



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :290 13 ఆదివారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంత మయ్యాయి: కిషన్ రెడ్డి

- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన కిషన్ రెడ్డి
- ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రక్షణశాఖ సమ్మతి తెలిపిందని వెల్లడి
- డీపీఆర్, మాస్టర్ ప్లాన్ ప్రక్రియ త్వరగా ముగించాలని నిర్ణయిం చామన్న కేంద్ర మంత్రి

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరోజ్ ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు.

...మిగతా 2 లో...



## ఢిల్లీ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్

# కీలక భేటీ...

- ఢిల్లీ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్ భేటీ
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు
- బ్రిక్స్ అధ్యక్ష పదవికి సహ కరించినందుకు చైనాకు మోదీ ధన్యవాదాలు
- గల్వాన్ ఘర్షణల తర్వాత సంబంధాల బలోపేతమే లక్ష్యంగా సమావేశం

ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య శనివారం ఢిల్లీలో కీలక భేటీ జరిగింది. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో భారత్ మండపంలో వీరిద్దరూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించి, బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.సమావేశం ప్రారంభంలో ప్రధాని మోదీ, షీ జిన్‌పింగ్‌కు సాదరంగా స్వాగతం పలికారు. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలకు చైనా అందించిన మద్దతుపై ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. "మీకు స్వాగతం పలకడం సంతోషంగా ఉంది. బ్రిక్స్ సదస్సులో మీ సానుకూల వైఖరికి ధన్యవాదాలు. ద్వైపాక్షిక సహకారంపై చర్చించేందుకు మనకు ఇప్పుడు మంచి అవకాశం లభించింది" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. ...మిగతా 2 లో...



## పహల్గాం దాడిపై బ్రిక్స్ దేశాల తీవ్ర ఖండన..

# ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్...

- పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిక్స్ దేశాలు
- ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించిన కూటమి
- న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో ఉగ్రవాదంపై కీలక తీర్మానం ఆమోదం
- ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతికీ ముడిపెట్టొద్దని స్పష్టం
- ఉగ్రవాదులకు, వారి మద్దతుదారులకు అండగా నిలవొద్దని పిలుపు

"న్యూఢిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో సభ్య దేశాలు ఉగ్రవాదంపై కీలక తీర్మానం చేశాయి. 2025లో జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదం 'ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం' అనే విధానానికే తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘా టించాయి. ఈ మేరకు సెప్టెంబర్ 12న ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్'లో తమ నిర్ణయాన్ని స్పష్టం చేశాయి. 2025 ఏప్రిల్ 22న పహల్గాంపై జరిగిన ఉగ్రదాడిని అత్యంత కఠిన పదజాలంతో ఖండిస్తున్నట్లు బ్రిక్స్ నేతలు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయపడటం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎప్పుడు, ఎవరు, ఏ కారణంతో చేపట్టినా అవి నేరపూరితమైనవేనని, ఏమాత్రం సమర్థనీయం కావని తేల్చిచెప్పారు. సరిహద్దులు దాటి సాగే ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు సరఫరా, వారికి సురక్షిత ఆశ్రయాలు కల్పించడం వంటి అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాడతామని బ్రిక్స్ దేశాలు ప్రతిజ్ఞ చేశాయి. ..మిగతా 2 లో..."

## ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా

- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
- అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.

...మిగతా 2 లో...





## రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు వర్షాలు

**హైదారాబాద్, సెప్టెంబర్ 12( ప్రజా వీక్షణం):** తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి.

# చేతులు కలిపిన...

## మోదీ, పుతిన్, జిన్‌పింగ్.. వైరల్ అవుతున్న ఫోటో

-
ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో ప్రత్యేక దృశ్యం
- రష్యా, చైనా అధ్యక్షులతో చేతులు కలిపిన ప్రధాని మోదీ
- ఏడేళ్ల తర్వాత భారత్‌లో పర్యటిస్తున్న జిన్‌పింగ్
- 'న్యూఢిల్లీ డిక్లరేషన్' ఆమోదించిన బ్రిక్స్ దేశాలు
- గ్లోబల్ సౌత్ పాత్ర పెరగాలని పిలుపునిచ్చిన మోదీ



భారత ఆతిథ్యమిస్తున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఒక ఆసక్తికర సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో కలిసి ఉన్న ఒక ఫొటోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. "ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు 2026 ప్రారంభమైంది" అనే క్యాప్షన్‌తో ఆయన ఈ పోస్ట్ చేశారు.న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముగ్గురు అగ్రనేతలు ఎంతో స్నేహపూర్వకంగా కనిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటిస్తుండటం గమనార్హం. ఆయన శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకోగా, పుతిన్ అంతకుముందే శుక్రవారం భారత్‌కు చేరుకున్నారు.

ప్రధాని మోదీ పంచుకున్న ఇతర చిత్రాలలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో కూడా ఉన్నారు.భారత్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ గమనాన్ని నిర్దేశించడంలో గ్లోబల్ సౌత్ దేశాలు ఇకపై వెనుకవరుసకే పరిమితం కాకుండా, నిర్ణయాధికారాల్లో కీలక భాగస్వాములు కావాలని ప్రధాని మోదీ తన ప్రారంభోపన్యాసంలో పిలుపునిచ్చారు. వివిధ అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ, శనివారం తెల్లవారుజాము వరకు జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం 'న్యూఢిల్లీ డిక్లరేషన్'కు బ్రిక్స్ దేశాధినేతలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

## వినాయక మండపాలకు

# ఉచిత విద్యుత్...

- గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి
- మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం



వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...

## కేసీఆర్ నా సూచనలు పట్టించుకోలేదు.. రేవంత్ రెడ్డి ఆ తప్పు చేయకూడదు: రాజాసింగ్

- హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ చేయడానికి నిధులు మంజూరు చేయడాన్ని స్వాగతించిన రాజాసింగ్
- నిధుల వినియోగంలో స్థానిక ఎమ్మెల్యేలను భాగస్వాములు చేయాలని విన్నపం
- ముందుగా బస్తీలు, గల్లీల్లో ప్రాథమిక సమస్యలు తీరాలని సూచన

తెలంగాణ శాసనసభలో 'కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లు' పై జరిగిన చర్చ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారుల తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలో ఎమ్మెల్యేల ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన ఆయన... ...మిగతా 2 లో...

www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

# పర్యావరణ సంరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దాం

## -తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవిందర్ గౌడ్,వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి

**తూప్రాన్ ప్రజా వీక్షణం ప్రతినిధి సెప్టెంబర్ 12:-**

వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవిందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశీ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజనీ రవిందర్ గౌడ్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డిలు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అలాగే ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో సామరస్య పూర్వకంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. రంగుల విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల రసాయనాలతో నీరు కలుషితమై దీని వల్ల వచ్చే అనర్థాలను స్థానిక ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది మెప్మా సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మేడ్చల్ రామస్వామి ఎన్నిక.

**మనోహరబాద్, సెప్టెంబర్ 12. ( ప్రజా వీక్షణం) ప్రతినిధి :-**

మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా మేడ్చల్ రామస్వామి అధికారికంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఆదేశాల మేరకు అధికారికంగా ప్రకటించారు. వీరితోపాటు తూప్రాన్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సర్గల వినీత్ కుమార్ ఎన్నికయ్యారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని మనోహ రెస్టారెంట్ వద్ద వీరి ఇరువురికి అధికారికంగా నియామాక పత్రాన్ని రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తాడేపు మహేందర్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాకు ఇచ్చిన ఈ పదవిని సొంత లాభాపేక్ష కోసం కాకుండా పార్టీకి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు గరిగే నరసింగారావు, అధికార ప్రతినిధి సత్యనారాయణ, నాయకులు చిట్టి మిల్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ, టేక్మాల్ వెంకట్ రెడ్డి, నాగరాజు గౌడ్, మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా, వెన్నెల్లి కృష్ణ, బక్క శ్రీనివాస్, వి. వెంకట్ రెడ్డి, ఎస్. కిట్టు, రేకల నయాందాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్...

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాద నిరోధక చర్యల్లో ద్వంద్వ ప్రమాణాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతీయతకూ, నాగరికతకూ లేదా నిర్దిష్ట జాతి సమూహానికీ ముడిపెట్టకూడదని నేతలు పిలుపునిచ్చారు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారిని, వారికి మద్దతునిచ్చే వారిని జాతీయ, అంతర్జాతీయ చట్టాల ప్రకారం బాధ్యులను చేసి, న్యాయస్థానం ముందు నిలబెట్టాలని కోరారు. ముఖ్యంగా యువతలో పొంచి ఉన్న తీవ్రవాదాన్ని, రాడికలైజేషన్‌ను ఎదుర్కోవడానికి సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని నొక్కిచెప్పారు. అయితే, ఈ దాడి వెనుక ఏ దేశపు మద్దతు ఉందనే విషయాన్ని ఈ డిక్లరేషన్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. గతంలో 2025 బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లోనూ, టియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులోనూ పహల్గాం ఘటనపై ఇదే తరహాలో ఖండన తీర్మానాలు వెలువడటం గమనార్హం.

## ఢిల్లీ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్

# కీలక భేటీ...

మొదటిపేజీ తరువాయి

ఈ భేటీకి ముందు ఇరు నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణం కనిపించింది. భారత్ మండపంలో ప్రధాని మోదీ, జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు పరస్పరం కరచాలనం చేస్తూ చిరునవ్వుతో కనిపించారు. అంతకుముందు, బ్రిక్స్ నేతలకు స్వాగతం పలికే వేదిక వద్ద ఏర్పాటు చేసిన రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయ చిత్రం నేపథ్యం గురించి ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడికి క్లుప్తంగా వివరించారు. 2020లో గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత భారత్-చైనా సంబంధాల దెబ్బతిన్న నేపథ్యంలో, వాటిని తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలు నెలకొనడం ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి అత్యంత కీలకమని భారత్ పలుమార్లు స్పష్టం చేసింది. ఇరు దేశాల నేతల వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో కలిసి పనిచేస్తామని చైనా రాయబారి కూడా శుక్రవారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్న జీ జిన్‌పింగ్‌కు విమానాశ్రయంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఘన స్వాగతం పలికారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

## -గణేశ్ నవరాత్రుల సందర్భంగా తూప్రాన్ లో శాంతి కమిటీ సమావేశం

## -ముఖ్య అతిథిగా పలు సూచనలు చేసిన తూప్రాన్ డీఎస్పీ నరెందర్ గౌడ్

**తూప్రాన్ ప్రజా వీక్షణం ప్రతినిధి సెప్టెంబర్ 12:-**

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఈరోజు తూప్రాన్ పట్టణంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలు,మత సామరస్యం,ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు మరియు ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవిందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్,ఎంఆర్వో చంద్రశేఖర్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు ఏఈ వెంకటేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి,కౌన్సిలర్లు రాథోడ్ జైపాల్ నాయక్,బైరం సత్యలింగం,చెలిమెల రాములు, అన్నపూర్ణ నారాయణ గుప్త , సబిత నాగేష్, ఐలేష్ యాదవ్,బొడ్డు రాధా శ్రీనివాస్,చంద అశోక్,మన్నె స్వామి,సత్యనారాయణ,స్వప్న నాగరాజు గౌడ్, జ్యోత్స్న వేణు, వినాయక మండపం కమిటీ సభ్యులు ప్రభుత్వ అధికారులు , పోలీస్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్...

మొదటిపేజీ తరువాయి

చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... “మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి” అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు.“హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది” అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కేసీఆర్ నా సూచనలు పట్టించుకోలేదు.. రేవంత్ రెడ్డి ఆ తప్పు చేయకూడదు: రాజాసింగ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది నిధులు మంజూరు చేయడం ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ... ఆ నిధుల వినియోగంలో స్థానిక ఎమ్మెల్యేలకు తగిన భాగస్వామ్యం కల్పించాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి సీఎం కేసీఆర్ కూడా హైదరాబాద్‌ను గొప్పగా అభివృద్ధి చేయాలని భావించినప్పటికీ... హైదరాబాద్ ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశాలు పెట్టాలని తాను ఇచ్చిన సూచనలను ఆయన పట్టించుకోలేదని రాజాసింగ్ గుర్తుచేశారు. ఇప్పుడైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ తప్పు చేయకుండా, నగర పరిధిలోని ఎమ్మెల్యేలందరితో కలిసి ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, స్థానిక సమస్యలపై ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయికి చేరాలంటే ముందుగా బస్తీలు, గల్లీలలో ఉన్న ప్రాథమిక సమస్యలు తీరాలని రాజాసింగ్ పేర్కొన్నారు. నగరంలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల మధ్య తీవ్ర అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని... మంచినీటి సరఫరా ప్రారంభమైన మొదటి 30 నిమిషాలు మురికి నీరే వస్తోందని సభ దృష్టికి తెచ్చారు. కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున 3, 4 గంటలకు నీరు విడుదల చేస్తుండటంతో ప్రజలు నిద్రలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తగినంత రవాణా, డ్రైనేజీ సదుపాయాలు ఉన్నాయో లేదో పరిశీలించకుండానే బహుళ అంతస్తుల (హైరైజ్) భవనాలకు అనుమతులు ఇవ్వడం వల్ల సమస్య మరింత సంక్లిష్టంగా మారుతోందని విమర్శించారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి: కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (జీఖూా) అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఞూఫీ) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతం

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

## రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12( ప్రజా వీక్షణం):**

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు. ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఞూఫీ) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# ఫుట్ పాస్, జాతీయ రహదారి అక్రమదారులపై-

## పోలీసులు, మున్సిపల్ అధికారులు మెరుపు దాడి

## ఇక మీదట ఫుట్ పాస్ ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే కేసులు నమోదు

**తూప్రాన్, సెప్టెంబర్ 12 ( ప్రజా వీక్షణం ) ప్రతినిధి :-**

తూప్రాన్ మున్సిపల్ ఆక్రమంగా ఫుట్పాస్, జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న ఆక్రమాణదారులపై పోలీసులు, మున్సిపల్ కమిషనర్ మెరుపు దాడి నిర్వహించారు. ఫుట్పాస్ ను ఆక్రమిస్తే ఇకపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అన్నారు. జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే ట్రాఫిక్ అంతరాయానికి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. భూ పరిపాలన, ధరణి పోర్టల్ అంశాలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)

ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టా బ్లిష్మెంట్ చట్టం నిబం ధనలు పాటిస్తూ రోగులకు మానవీయ దృక్పథంతో వైద్య సేవలు అందించాల ని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్, జిల్లా మేనే జర్ విక్రమ్, మున్సిపల్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి రోహిణి, ఏకశిలా ఆసుప త్రులను తనిఖీ చేశారు. వైద్యుల వివరాలు, ఫీజుల ధరల పట్టిక, ప్రభుత్వ అనుమతులు, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ సేవలను పరిశీలించారు. ఫీజుల పట్టి కను స్పష్టంగా ప్రదర్శించక పోవడంతో పాటు గుర్తించి న ఇతర లోపాలపై రెండు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేస్తామని డాక్టర్ అప్పయ్య తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం: జీలుగుమిల్లి, వేలేరుపాడు మండలాల్లో 3 వేల మట్టి గణనాథుల ఉచిత పంపిణీ !

### వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కక్కిరాల ఉపేంద్ర చొరవతో పర్యావరణహిత వినాయక చవితి

జీలుగుమిల్లి సెప్టెంబర్ 12(ప్రజా వీక్షణం)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లాలోని జీలుగుమిల్లి మరియు వేలేరుపాడు మండలాల్లో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ వాసవి సేవాదళ్ ఒక అద్భుతమైన మరియు ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు హానికరమైన రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల ప్రకృతికి, జలవనరులకు కలుగుతున్న ముప్పును దృష్టిలో ఉంచుకుని, సంస్థ తరఫున ఏకంగా 3,000 మట్టి గణనాథుడి ప్రతిమలను ఉచితంగా ప్రజలకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కక్కిరాల ఉపేంద్ర ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉద్ఘాటించారు. రసాయనాలతో కూడిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నదులు, చెరువులు కలుషితమై జలచరాలు, మానవ ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా మన సనాతన సంప్రదాయాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, పర్యావరణాన్ని కూడా రక్షించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించేందుకే ఈ ఉచిత మట్టి ప్రతిమల పంపిణీ చేపట్టామని, ప్రజల నుంచి వస్తున్న స్పందన ఎంతో సంతోషాన్నిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు తదితరులు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి వాసవి సేవాదళ్ చేపట్టిన ఈ మహత్కార్యాన్ని అభినందించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జీలుగుమిల్లి మరియు వేలేరుపాడు మండలాల్లో వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మట్టి గణనాథుల పంపిణీ కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా పర్యావరణ హితమైన విగ్రహాలనే పూజిస్తామని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.




## భద్రకాళి బండ్ పనులు వేగవంతం చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)

భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమా ణాలతో వేగవంతంగాపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధి కారి చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించా రు. శనివారం బండ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలిం చారు. గ్రానైట్, పాత్‌వేలు, లైటింగ్, డ్రైనేజీ పనులతో పాటు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నా రు. ఖాళీ ప్రదేశాల్లో విరివి గా మొక్కలు నాటి గ్రీనరీని ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి సందర్శకులకు ఆహ్లాద కరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధి కారులను ఆదేశించారు. వరంగల్ పశ్చిమ నియోజ కవర్గంలోని కనకదుర్గకాల నీ, వడ్డేపల్లి, సుధానగర్ లోని పోలింగ్ కేంద్రాలు, విచారణ కేంద్రాలు, ప్రత్యేక క్యాంపులను శనివారం ఆమె పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనామలీ స్ జాబితాలోని ఓటర్లకు నోటీసులు సత్వరం అందిం చి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను యాప్‌లో అప్ లోడ్ చేసి హియరింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలను ఆదేశించా రు. ఓటర్లకు అవసరమైన సమాచారం, సేవలు సుల భంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## మానవ హక్కుల కమిటీ బాధ్యతలకు రాథోడ్ రమేష్ రాజీనామా

### - జర్నలిస్టుగా ప్రజాసేవలో కొనసాగుతా..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మానవ హక్కుల కమిటీ బాధ్యతలకు రాథోడ్ రమేష్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన గురువారం రాష్ట్ర అధ్యక్షులకు తన రాజీనామా లేఖను పంపారు.కెరమేరి మండలం బోరిలాల్ గూడ గ్రామానికి చెందిన రాథోడ్ రమేష్ గత కొంతకాలంగా జిల్లా మానవ హక్కుల కమిటీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, పేదల హక్కుల కోసం పోరాడుతున్నారు. అయితే తాను జనంసాక్షి దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్న నేపథ్యంలో, జర్నలిజం నిబంధనల ప్రకారం ఒకేసారి రెండు బాధ్యతల్లో కొనసాగడం సరికాదని భావించి, మానవ హక్కుల కమిటీ బాధ్యతలకు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ మాట్లాడుతూ మానవ హక్కుల కమిటీలో పనిచేసిన కాలంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. నేను ఏ పదవిలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నా పోరాటం ఆగదు. ఇకపై పూర్తిస్థాయిలో జర్నలిస్టుగా, నా కలం ద్వారానే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగే వరకు పోరాడుతాను" అని స్పష్టం చేశారు.నిజమైన జర్నలిస్టుగా ప్రజల పక్షాన నిలబడటమే తన లక్ష్యమని, ఎలాంటి బెదిరింపులకు భయపడేది లేదని ఆయన అన్నారు.రాథోడ్ రమేష్ నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని పలువురు ప్రశంసిస్తున్నారు. ఆయన భవిష్యత్తులో జర్నలిస్టుగా మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## పెంటపాడు ఏపీటీఎఫ్ కన్వీనర్‌గా ఎస్వీ జ్యోతి

### ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం

తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజా వీక్షణం)



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్ --1938) పెంటపాడు మండల కన్వీనర్ గా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నం బర్--2, వల్లూరుపల్లిలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న ఎస్వీ జ్యోతిని నియమించి నట్లు ఏపీటీఎఫ్ పశ్చిమగోదా వరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ, హరికృష్ణ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ --1938 కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో పాటు సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఉంద న్నారు. ఉపాధ్యా య ఉద్యమాలతో పాటు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో పోరాడిన మార్పు బాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రస్తుత రాష్ట్ర నాయకత్వం ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఫ్యాప్టో, జేఏసీల్లో సైతం ఏపీటీఎఫ్ చురుకైన పాత్ర పోషిస్తోందని తెలిపారు. మండల కన్వీనర్‌గా నియమితులైన ఎస్వీ జ్యోతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీటీఎఫ్ --1938 ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం సంఘ నాయకులు, సభ్యుల సహకారంతో ఐక్యంగా పనిచేస్తానని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తూ ఏపీటీఎఫ్ మండలంలో మరింత బలోపేతం చేస్తానని వివరించారు. జ్యోతికి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరవల్లి రమేష్, వేమూరి శ్రీవల్లి, టి. ఆనంద్ ప్రసాద్, ఎం. సీతారామయ్య, ఏఎన్వీ సుభాషిణి, పి. నాగరాజు, పి. రాజేశ్వరరావు, కొల్లాబత్తుల జాన్ మోజెస్, ఎ. అన్నపూర్ణ, కె. గంగరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి తో సమరశీల పోరాటాల కు సన్నద్ధమవుదాం

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)

తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై సమ రశీల ప్రజాస్వామిక పోరా టాలకు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం ఎల్లా పూర్ గ్రామంలో మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్ష తన శనివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ.. నైజాం పాలనలో ప్రజలపై సాగిన దోపిడీ, నిర్బంధాల కు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాటం చారిత్రాత్మక మైందన్నారు. బద్దం ఎల్లా రెడ్డి, మఖ్దూమ్ మొహియు ద్దీన్, నల్ల నరసింహులు, రావి నారాయణరెడ్డి తది తర విప్లవ వీరుల త్యాగాల స్ఫూర్తితో నేటి ప్రజా సమ స్యలపై పోరాటాలు నిర్వ హించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, యువత సమ స్యలపై దేశవ్యాప్తంగా కొన సాగుతున్న ఉద్యమాలు ప్రజల్లో పెరుగుతున్న అసం తృప్తికి నిదర్శనమన్నారు. రాజ్యాంగం,ప్రజాస్వామ్యం, పౌర హక్కుల పరిరక్షణకు ప్రజలు ఐక్యంగా పోరాడాల ని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నేదు నూరి రాజమౌళి మాట్లాడు తూ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలుమరో ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని అన్నారు. సీని యర్ నాయకుడు మోతె లింగారెడ్డితో పాటు షేక్ బాబు, రేణికుంట్ల రాజయ్య, గోపు బుచ్చిరెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డి, ముజ్జిగ పరశురాములు, గోపరాజు భద్రయ్య, మహిపాల్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కిట్స్ వరంగల్ విద్యా ర్థులకు రూ.11 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)

కిట్స్ వరంగల్‌కు చెందిన ఐదుగురు ఈఈఈ విభా గం బీటెక్ చివరి సంవత్స రం విద్యార్థులు చెన్నైకి చెందిన జీఈ వెర్నోవా కంపె నీలో రూ.11 లక్షల వార్షిక ప్యాకేజీతో ఇంజనీర్ ఉద్యో గాలకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 11న నిర్వహించి న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో మూడు దశలైన రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, ఇంటర్వ్యూలో ప్రతిభ కన బరిచి కొండ రిత్విక్,తుమ్మ మణి రిత్విక్, అనుమాండ్ల రుత్విక్ రెడ్డి, బొడ్డుల నీర జ్, అన్నందాస్ శ్రావణి ఎంపికయ్యారు. ఈ సంద ర్భంగా కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు, కోశా ధికారి పి. నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ. కె. అశోక్ రెడ్డి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ప్రొ. వై. పురం దర్ తదితరులు విద్యార్థు లను అభినందించారు.



## ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించాలి....

### జె ఎ సి కన్వీనర్ ఎలగందుల తిరుపతి...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో ని పెంచికల్ పేట మండలంలో సమీకృత గురుకుల పాఠశాల సాధన జె ఎ సి కన్వీనర్ ఎలగందుల తిరుపతి, తెలిగె రమేష్, పుల్గం దామాజీ, ఆల్ తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ సుంపుటం సాయికిరణ్ నిర్వహిస్తున్న ఇట్టి దీక్షకు ఆరవ రోజున మండల కేంద్రంలో పాఠశాల నిర్మాణానికి అవసరమైన 25 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు వెంటనే గుర్తించి కెటాయించాలని రాజగొండు సేవా సమితి మండల ఉపాధ్యక్షుడు కొడప బుజంగరావు, కొలవారు సంఘం మండల అధ్యక్షుడు మానెపల్లి బుజంగరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన సంఘాల నాయకులు, పెంచికల్ పేట్ సర్పంచ్ శేక్ ఉస్మాన్, నాయకులు లోన్కరి రమేష్, వివిధ గ్రామాల యువత, ప్రజలు పాల్గొన్నారు



# జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ జనరల్ బాడీ సమావేశం: మున్సిపల్ సమరానికి శంఖారావం!





?జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 12: (ప్రజా వీక్షణం)

స్థానిక ఆలపాటి గంగాభవాని కళ్యాణ మండపంలో జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ జనరల్ బాడీ సమావేశం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. రాబోయే కాలంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను అత్యంత వ్యూహాత్మకంగా ఎదుర్కొనేందుకు ఈ సమావేశం వేదికగా దిశానిర్దేశం చేశారు. 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంపై విస్తృత సమీక్ష ఇదివరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" డోర్-టు-డోర్ కార్యక్రమంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి వార్డులోనూ అధ్యక్షులు, కార్యదర్శులు ప్రదర్శించిన పనితీరును అభినందించారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి లభించిన స్పందనను సమీక్షించడంతో పాటు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కూలంకషంగా చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నాయకులు నిరంతరం ప్రజల వెంటే ఉండాలని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం త్వరలో జరగనున్న జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి వార్డులోనూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రతి ఇంటా కూటమి ప్రభుత్వ సందేశాన్ని తీసుకువెళ్లడంపై నాయకులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వార్డు అధ్యక్ష, కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు .కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజల్లోకి...రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని వక్తలు గుర్తుచేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూడటంలో తెలుగుదేశం శ్రేణులు కీలక పాత్ర పోషించాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి వార్డులోనూ నాయకులంతా సమన్వయంతో, ఐక్యతతో పనిచేసి పార్టీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.పెద్దఎత్తున హాజరైన ప్రముఖులు, నాయకులు ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు, కార్యదర్శులు కొండ్రెడ్డి కిషోర్, కోనేటి చంటి, నంబూరి రామచంద్ర రాజు, చిట్టిబోయిన రామలింగేశ్వర, మండవ లక్ష్మణరావు, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, బొబ్బర రాజుపాల్ కుమార్, పాకనాటి ఝాన్సీ, పెనుమర్తి రామకుమార్, షేక్ ముస్తఫా, మారిశెట్టి సత్యనారాయణ, గుమ్మడి ప్రసాద్, మద్దిపాటి నాగేశ్వర రావు, కంప రాజేంద్ర, బలరాం, రాంబాబు, మాణిక్ల నాగేశ్వరరావు, అబ్బిన దత్తాత్రేయ, చెరుకూరు శ్రీధర్, తూటుకుంట రాము, షేక్ యాకాబ్, చిట్రోస్ తాతాజీ, కోటగిరి ప్రమీల, మార్గాన్ని వినూతన తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు జంగారెడ్డిగూడెం పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్ష కార్యదర్శులు, యూనిట్, క్లస్టర్, బూత్ కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల

బాపట్ల : సెప్టెంబర్ 12 ( ప్రజా వీక్షణం )




పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.వినాయక చవితిని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు కొత్త ఆంజనేయ ప్రసాద్ సౌజన్యంతో ఈ నెల 14న సోమవారం ఉదయం 6 గంటలకు రథం బజార్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఏటా పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు.చిన్న చిన్న మంచి పనులే పర్యావరణ పరిరక్షణకు పునాదిగా నిలుస్తాయన్నారు. రసాయన రంగులతో తయారైన విగ్రహాలకు బదులుగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి ప్రతిమలను వినియోగించాలని సూచించారు.ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనం సందర్భంగా కూడా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం భక్తులకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

# పెన్షన్ దరఖాస్తు గడువును 25 వరకు పెంచాలి

## జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన అదిశేషు

కర్లపాలెం : సెప్టెంబర్ 12 ( ప్రజా వీక్షణం )

కొత్త పెన్షన్ ల కోసం దరఖాస్తు చేసుకునే వారి కోసం దరఖాస్తు గడువును ఈ నెల 25 వరకు పెంచాలని జనసేన పార్టీ బాపట్ల జిల్లా దివ్యాంగులు జనసైనికుడు గోగన అధిశేషు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లను కోరారు.ఆయన శనివారం కర్లపాలెం మండలం వేటవానిపాలెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....12,13,14 తేదిలు వరుసగా 3 రోజులు సెలవు దినాలు కావున దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు దరఖాస్తు చేసుకోవడానికి గడువు సరిపోదు కాబట్టి ఈ నెల 25 వ తేది వరకు పొడగించాలని కోరారు.ఈ సమావేశంలో బాపట్ల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షుడు కంది వెంకటరెడ్డి,కర్లపాలెం మండల అధ్యక్షుడు జానీ బాషా,వేటవారిపాలెం గ్రామ దివ్యాంగుల నాయకుడు కుంచాల కోటిరెడ్డి పాల్గొన్నారు.



# నాలుగు రైల్వే ప్రాజెక్టులు.. తెలంగాణ అభివృద్ధికి కొత్త పట్టాలు

హెచ్. ప్రతాప్

తెలంగాణ అభివృద్ధిలో రైల్వే మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్యం, ఉపాధి, ప్రయాణ సౌకర్యాలు విస్తరిస్తున్న నేపథ్యంలో రైళ్ల రాకపోకల సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరం. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం, అనుమతులు ఇవ్వడం ఆశాజనక పరిణామం. ఘట్‌కేసర్--కాజీపేట, సనత్‌నగర్--వాడి, కాజీపేట--విజయవాడ, కాజీపేట--బల్హార్షా మార్గాల అభివృద్ధి తెలంగాణ రవాణా వ్యవస్థకు కొత్త ఊపునివ్వనుంది.ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఘట్‌కేసర్--కాజీపేట మధ్య 110 కిలోమీటర్ల నాలుగు రైలు మార్గాల నిర్మాణానికి రూ.2,419 కోట్లు మంజూరు చేసింది. ఈ మార్గం ప్రస్తుతం అధిక రద్దీతో ఉంది. అదనపు మార్గాలు అందుబాటులోకి వస్తే హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల మధ్య ప్రయాణికుల రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు సరకు రవాణా సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఈ మార్గంలో అదనంగా ఏడాదికి 98.3 లక్షల టన్నుల సరకు రవాణాకు అవకాశం ఏర్పడుతుందని కేంద్రం అంచనా వేసింది. సనత్‌నగర్--వాడి మార్గం తెలంగాణను కర్ణాటకతో అనుసంధానించే అత్యంత ముఖ్యమైన రైల్వే మార్గం. సుమారు 173 కిలోమీటర్ల మేర మూడో, నాలుగో రైలు మార్గాల అభివృద్ధికి రూ.5,012 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించారు. ఇప్పటికే అధిక రద్దీ ఉన్న ఈ మార్గంలో అదనపు మార్గాలు ఏర్పడితే ప్రయాణికుల రైళ్లతో పాటు బొగ్గు, సిమెంట్, ఆహార ధాన్యాల వంటి సరకు రవాణా మరింత వేగంగా సాగుతుంది. కాజీపేట--విజయవాడ మార్గం దక్షిణ భారత రైల్వే వ్యవస్థలో అత్యంత కీలకమైనది. 118 కిలోమీటర్ల మేర బహుళ రైలు మార్గాల అభివృద్ధికి సుమారు రూ.1,535 కోట్లు కేటాయించారు. ఈ మార్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రయాణికులు, సరకు రవాణాకు మరింత సామర్థ్యం లభిస్తుంది. ఇక కాజీపేట--బల్హార్షా మార్గం తెలంగాణ పారిశ్రామిక, ఇంధన అవసరాలకు అత్యంత ప్రాధాన్యమైనది. 203 కిలోమీటర్ల మేర మూడో రైలు మార్గం ఏర్పాటుకు సుమారు రూ.3,000 కోట్లు వ్యయం అవుతుందని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. సింగరేణి, ఇతర ప్రాంతాల నుంచి బొగ్గు, పారిశ్రామిక సరకు రవాణాకు ఇది కీలక మార్గంగా నిలుస్తుంది. ఈ నాలుగు ప్రాజెక్టుల అంచనా వ్యయాలను కలిపితే సుమారు రూ.11,966 కోట్లు. ఇది కేవలం రైల్వే మౌలిక వసతులపై పెట్టుబడి కాదు.. తెలంగాణ ఆర్థిక చలనశీలతకు పెట్టుబడి. రైల్వే మార్గాల సామర్థ్యం పెరిగితే పరిశ్రమలకు వేగవంతమైన సరకు రవాణా, రైతులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం, ప్రయాణికులకు ఎక్కువ రైళ్లు, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి.పట్టాలు పెరిగితే రైళ్లు మాత్రమే పెరగవు.. అభివృద్ధి వేగం పెరుగుతుంది. ఆమోదాలు పనులుగా, పనులు పూర్తయి ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులుగా మారినప్పుడే ఈ పెట్టుబడులకు అసలైన అర్థం ఉంటుంది. తెలంగాణ భవిష్యత్తు ఆర్థిక ప్రగతికి ఈ రైల్వే ప్రాజెక్టులు బలమైన పట్టాలుగా మారాలి.

# టీ. నర్సాపురంలో ఘనంగా వినాయక వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం..





## రిబ్బన్ కట్ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి, జనసేన మండలాధ్యక్షులు అడపా నాగరాజు..

## బహుమతులు స్పాన్సర్ చేసిన కరాటం రాంబాబు, అడపా నాగరాజు, చింతలపాటి మధు!

పోలవరం సెప్టెంబర్ 12(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని టీ. నర్సాపురం మండలం కేంద్రంలో వినాయక చవితిని పురస్కరించుకుని వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో మరియు గ్రామ యువత సహకారంతో ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి మరియు టీ. నర్సాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని వారు కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్థానిక ప్రముఖులు ముందుకు వచ్చి బహుమతులను స్పాన్సర్ చేశారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని కరాటం రాంబాబు, రెండో బహుమతిని జనసేన మండలాధ్యక్షులు అడపా నాగరాజు, మూడవ బహుమతిని చింతలపాటి మధు స్పాన్సర్ చేయడం జరిగింది.ఇదే వేడుకలో మరో ప్రత్యేక కార్యక్రమం కూడా జరిగింది. స్వర్గీయ పల్లగాని రాంబాబు జ్ఞాపకార్థం వారి కుమారులు పల్లగాని మురళి మరియు అశోక్.. నర్సాపురం వాలీబాల్ జట్టు సభ్యులందరికీ ఉచితంగా టీషర్టను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీ. నర్సాపురం గ్రామ అధ్యక్షులు పాలేటి సత్తిబాబు, కొరివి శ్రీకాంత్, పల్లగాని పోతురాజు, తాటికొండ నరేష్, కోలుకులూరి రాంబాబు, సాయిలా కాశీ, కొలగాని చిన్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు టోర్నమెంట్ నిర్వాహకులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాపట్ల మండలం చెరువు గ్రామంలో రూ.50 లక్షలతో నూతన త్రాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : సెప్టెంబర్ 12 ( ప్రజా వీక్షణం )

బాపట్ల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు మరో కీలక హామీని నెరవేర్చేందుకు శ్రీకారం చుట్టారు.బాపట్ల మండలం చెరువు గ్రామంలో ప్రజల దీర్ఘకాలిక త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు, సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే త్రాగునీటి పథకానికి ఆయన శనివారం ఘనంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## జీలుగుమిల్లి ప్రజా సంఘాల కార్యాలయంలో ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి వేడుకలు!

జీలుగుమిల్లి, సెప్టెంబర్ 12:(ప్రజా వీక్షణం)

దేశ రాజకీయాల్లో నిబద్ధతకు, ప్రజా పోరాటాలకు నిలువెత్తు రూపమైన కమ్యూనిస్ట్ యోధుడు, సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమరజీవి సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి వేడుకలను జీలుగుమిల్లి మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆఫీసులో అత్యంత ఘనంగా, భావోద్వేగాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో అందరూ కలిసి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కొద్దిసేపు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సిరి బత్తుల సీతారామయ్య, చిట్టి బొమ్మ కొండలరావు, దాసరి రామారావు అలాగే ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ తదితరులు ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. “సీతారాం ఏచూరి కేవలం ఒక పార్టీకి నాయకుడే కాదు, దేశంలో ఉన్న లౌకికవాద మూలాలను కాపాడడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మేధావి. పార్లమెంటులో అయినా, ప్రజల మధ్య వీధుల్లో అయినా పేదలు, కార్మికులు, కర్షకుల పక్షాన ఆయన గళం ఎత్తిన తీరు ఎప్పటికీ మరువలేం. నేడు దేశం ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యలపై ఆయన చూపిన పోరాట పటిమ మనందరికీ ఎప్పుడూ స్ఫూర్తిదాయకం” అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని నాయకులు పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపనను, ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. చివరగా, ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ముగించారు.



## మేక వెంకటేశ్వర్లు పెద్దకర్మ కార్యక్రమంలో రావు సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట : సెప్టెంబర్ 12 ( ప్రజా వీక్షణం )

చిలకలూరిపేట పట్టణంలో శనివారం జరిగిన మేక వెంకటేశ్వర్లు పెద్దకర్మ కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు పాల్గొని మేక వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.



## న్నేళ్ల నుండి నిద్రపోతున్న ప్రతిపక్షం నేడు ర్యాలీల పేరుతో అలజడి సృష్టించటానికి బయలుదేరారు

### బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : సెప్టెంబర్ 12 ( ప్రజా వీక్షణం )



శనివారం ఉదయం బాపట్ల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ..... మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పినట్లు ప్రజలకు తన స్వంత డబ్బులతో నీళ్లు అందించినట్లు చెప్పారు .ఓక ఎమ్మెల్యేగా ఆయనకు సాధ్యమా..ఆ నిధులు అయనవా లేక ప్రభుత్వానివా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే కాక ముందే నేను సుమారు 9 కోట్లు కంటే పై చిలుకు దేవాలయాలకు కాని, చర్చ్ కు కాని, ఇఫ్తార్ విందులకు కాని నేను చేసినంత అయన చేశాడా.. అని ప్రశ్నించారు .బాపట్ల టౌన్ లో ఒక రోడ్ వేయించిన కొన మొత్తం చేసినట్లు చెప్పటం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు.త్వరలో బాపట్ల పరిసర ప్రాంతాలలో లెమన్ ట్రీ హోటల్ ప్రారంభం కాబోతుందని,అదే విధంగా ఇంకా కొన్ని ఫైవ్ స్టార్ హోటల్స్ వస్తాయని చెప్పారు.నాగరాజు కాల్వ బ్రిడ్జిని శంకుస్థాపన చేసినప్పుడు వైఎస్సార్ సీపీ వారు నవ్వారని,ఇప్పుడు ఆ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.నాకు దానం చేయటం,ఖర్చు పెట్టటం,సంపాదించటం తెల్సని చెప్పారు.డిఎస్సి మీద తవ్వేకొద్ది మీ చెడు బయట పడుతుందని, టీడీపీ ఏ సవాలుకైనా మీరు వాడే మాటగారు మేము సిద్ధం అని అన్నారు.మీ సమయంలో ఊరంతా ఫ్లెక్సీ మయం చేసారని,మనల్ని ప్రజలు గెలిపించింది మన ముఖాలు చూపించటానికి కాదని,వారికీ పనులు చేయాలనీ తెలిపారు కరెంట్ విషయంలో పిర్యాదు రాగా,దాని విషయంలో విద్యుత్ శాఖను సంప్రదించగా, పవన విద్యుత్,నీటి విద్యుత్ అందుబాటులో లేనందున ప్రస్తుతం ధర్మల్ విద్యుత్ మాత్రమే అందుబాటులో ఉండటం వలన కొంత సర్దుబాటు చేస్తున్నారని తెలిపారు.

## పార్టీ జెండాను ఎగురవేసిన ఎంపీ అరుణమ్మ..

దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా విక్షణం

దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామం లో శనివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు .డీకే. అరుణమ్మ మరియు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ముచర్ల జనార్ధన్ రెడ్డి ,పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కౌకుంట్ల మండల అధ్యక్షుడు, బడుగుల రాజేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి సంగల రవీందర్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గుంజ శ్రీనివాస్ ముదిరాజ్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.ముచ్చింతల గ్రామానికి జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ కి డైనింగ్ హాల్ , ఐమాక్స్ లైట్లు 4 మంజూరు చేయవలసిందిగా ఎంపీ. డీకే .అరుణ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్లమెంటు కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ముచ్చింతల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గుంజ శ్రీనివాస్ ముదిరాజ్, అశోకవర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ వడ్ల శంకర్, రాఘవేంద్ర , బుచ్చిరెడ్డి, బత్తుల శ్రీనివాస్ యాదవ్, బైనీ కృష్ణయ్య , కావలి మధు, మల్లెల సాయికుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాతలులో 39 కేసులు పరిష్కారం..

దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజావి క్షణం

దేవరకద్ర మండల కేంద్రం లో గల నూతన జూనియర్ సివిల్ జడ్జి రవి శంకర్, డిసలా అడ్వకేట్ ఆర్ ఆర్. మన్యం, సోషల్ వర్కర్ సురేష్, శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, గృహహింస, మనోవర్తి సత్వరమే పరిష్కరించుకోవాలని, క్షణికావేశంలో జరుగుతున్న నేరాలను పరిష్కరించుకునే విధంగా ఈ లోకాదలతలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా 39 క్రిమినల్ కేసులు ఒక్క సివిల్ కేస్ దేవరకద్ర జూనియర్ సివిల్ జడ్జి ఆధీనంలో పరిష్కరించబడ్డాయి. కోర్ట్ కానిస్టేబుళ్లు మైపాల్ రెడ్డి శివకుమార్ నారాయణ, విశాల్, కోర్టు స్టాప్ ఎల్లప్ప సూపర్డెంట్ క్లర్క్ రవికుమార్ విజయ్ అటెండర్ రాజు శరత్ పాల్గొన్నారు.




## ఆపదలో అండగా.. సీఎంఆర్ఎఫ్ భరోసా

### 38 మంది లబ్ధిదారులకు రూ.42.46 లక్షల ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబరు12 (ప్రజా వీక్షణం)

ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 38 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం రూ.42,46,831 విలువైన చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ అనారోగ్యాలతో చికిత్స పొందుతున్న వారు, వివిధ కారణాలతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఊరటనిస్తుందని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఇప్పటివరకు రికార్డుస్థాయిలో 1,138 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మొత్తం రూ.7,33,45,229 ఆర్థిక సహాయాన్ని అందజేశామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరంతరం అండగా నిలుస్తున్నామని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ, అడపా ప్రసాద్, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, బొడ్డు సాయి,చాపల రమేష్, పసుమర్తి రామ్ లక్ష్మణ్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొగులూరులో వైసీపీకి షాక్ .. టీడీపీలోకి 25 కుటుంబాల భారీ చేరికలు

### కూటమి ప్రభుత్వ అభివృద్ధి--సంక్షేమ పాలనకు ఆకర్షితులై టీడీపీ బాట పట్టిన వైసీపీ నేతలు..

మొగులూరు, సెప్టెంబర్12 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన 25 కుటుంబాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతోనే టీడీపీలో చేరుతున్నామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధితో పాటు అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రభుత్వం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందన్నారు. నందిగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల సాధన, సంక్షేమ ఫలాల అందజేతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను కూటమి వైపు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే టీడీపీ బలంప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ రానున్న రోజుల్లో మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు,స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ (ప్రజా వీక్షణం)

పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైనద్వారకాతిరుమలలో కొలువైన వెంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, మహాలక్ష్మి తుషార్ కాజు ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ బండారు బెనర్జీ బాబు, తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాజులూరి దుర్గా మల్లేశ్వరరావు, తాడేపల్లిగూడెం విశాల సహకార పరపతి సంఘం డైరెక్టర్ కేశవభట్ల విజయ్, తాడేపల్లిగూడెం జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బరనపలెపు ముఖేష్ శనివారం దర్శించుకున్నారు. స్వామివారిని భక్తిపూర్వకంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీనివాసుని కృపాకటాక్షాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ద్వారకాతిరుమల క్షేత్రంలోని ఆధ్యాత్మిక వాతావరణం, పండితుల వేదమంత్రాలు, స్వామివారి నామస్మరణ తమను ఎంతగానో పరవశింపజేశాయని తెలిపారు. స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకోవడం ద్వారా తమకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు మనశ్శాంతి, ప్రశాంతత లభించాయని తెలిపారు. వెంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

## మున్నలూరుకు బీటీ రోడ్డు .. రాకపోకలకు మెరుగైన సౌకర్యం

### గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీటలి

### -- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల: గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామంలో కంచికచర్ల ఏజెన్సీ రహదారులు, భవనాల శాఖ రహదారి నుంచి మున్నలూరు వరకు 1.350 కిలోమీటర్ల మేర చేపట్టనున్న బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే సౌమ్య శంకుస్థాపన చేశారు. ఈ రహదారి అభివృద్ధి పూర్తయితే మున్నలూరు గ్రామ ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార అవసరాలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు .నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు సౌమ్య తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్నలూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రంగనాయక స్వామి రథోత్సవం..





దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో రంగనాయకస్వామి రథోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. రథోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో రంగు రంగులతో తీర్చిదిద్దారు. గత సంపై స్వామివారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు స్వామివారికి ప్రజలు ప్రత్యేకంగా పూజలు చేశారు. దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలోని ఊరగుట్టపై కొలువుదీరిన శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు శ్రావణమాసం చివరి రోజున అంగరంగ వైభవంగా జరిగాయి. సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని స్థానికులు చెబుతున్నారు. ఆలయ చరిత్రను పరిశీలిస్తే... పూర్వం సప్త ఋషులు ఈ ప్రాంతంలో ఘోర తపస్సు చేయగా, వారి తపస్సుకు మెచ్చిన స్వామివారు కొండ గుహల్లో స్వయంభువుగా వెలిశారని భక్తుల విశ్వాసం. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే... శ్రావణమాసం నెల రోజుల పాటు గ్రామంలోని ప్రజలు మద్యానికి, మాంసాహారానికి దూరంగా ఉంటూ, నిష్టతో స్వామివారిని పూజిస్తారు. శ్రావణమాసం అమావాస్య రోజున జరిగే రథోత్సవం ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఆలయం నుంచి బయలుదేరిన స్వామివారి రథం గ్రామంలోని రచ్చకట్ట వరకు చేరుతుంది. అక్కడ ఉన్న వేపచెట్టును స్వామివారి రథం తాకగానే... వేపాకు తీయగా మారుతుందని స్థానికుల విశ్వాసం. ఈ తీయటి వేపాకును స్వామివారి ప్రసాదంగా భావించి భక్తులు స్వీకరిస్తారు. ఈ వేపాకు తింటే ఎలాంటి రోగాలు దరిచేరకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని భక్తుల నమ్మకం. ఈ విశిష్టమైన రథోత్సవాన్ని తిలకించేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల నుంచి



కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వెంకటాయపల్లికి తరలివచ్చారు. భక్తుల రాకతో వెంకటాయపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగగా... భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. 500 ఏళ్ల చరిత్రను తనలో దాచుకున్న ఈ పుణ్యక్షేత్రం... భక్తుల విశ్వాసానికి, గ్రామ ప్రజల భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి రోజున జరిగే శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు... వెంకటాయపల్లి గ్రామానికి ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపును తీసుకొస్తున్నాయి.

## పోలింగ్ బూతులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్..

దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజావిక్షణం

మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో నూట1 33, 134, పోలింగ్ బూతులను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. అలాగే ప్రజలు కూడా సర్ కార్యక్రమానికి పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సర్ కార్యక్రమం నవంబర్ 9 వరకు ఉన్నదని 9న ఓటరు తుది జాబితా వస్తుందని ఆయన తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ మహ్మద్ హర్షద్, ఆర్ ఐ శరత్ నాయక్, బి ఎల్ వోలు, తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలతో పాటుగా ఓబీని తొలగించాలి

### - రోజుకి ఆఫ్ లోడింగ్ ద్వారా 12.1 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపే లక్ష్యం

### - అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి దిశానిర్దేశం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 12

(ప్రజా వీక్షణం):

రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును అందించాల్సి ఉన్నందున దీని కోసం సవరించిన ఓవర్ బర్డెన్ లక్ష్యాలను రోజువారీగా సాధించాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఆయన సింగరేణి వ్యాప్తంగా 15 ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ తవ్వి తీసే పనులు నిర్వహిస్తున్న 19 ఆఫ్ లోడింగ్ సంస్థల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని దీనికి అనుగుణంగా సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్తు కేంద్రాలకు సరఫరా చేసేందుకు ప్రణాళికలు అమలు జరుపుతోందని దీనికి అనుగుణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో సవరించిన ఓబీ తొలగింపు లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు 1,205 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించే లక్ష్యాన్ని నిర్దేశించగా 101 శాతంతో 1,221 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించడం జరిగిందన్నారు. అయితే మొత్తం 19 ఆఫ్ లోడింగ్ సంస్థలలో ఆగస్టు నెలాఖరు వరకు 8 ఆఫ్ లోడింగ్ సంస్థల వారు మాత్రమే 100 శాతం ఓవర్ బర్డెన్ లక్ష్యాలు సాధించారని మిగిలిన వారు లక్ష్యాలు సాధిస్తూ సహకరించాలన్నారు. కాగా సెప్టెంబర్ నెలలో నిర్దేశిత రోజువారీ ఓబీ తొలగింపు లక్ష్యం 7.28 లక్షల క్యూబిక్ మీటర్లుగా భావించినప్పటికీ పెరుగుతున్న బొగ్గు డిమాండ్ కు అనుగుణంగా రోజువారీ లక్ష్యాన్ని 12.1 లక్షల




క్యూబిక్ మీటర్లుగా నిర్ణయించామని దీనికి అనుగుణంగా లక్ష్యాలు సాధించాలని కోరారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలు ఖచ్చితంగా సాధించాలని ఆదేశించారు. జె.వి.ఆర్ ఓ.సి, మణుగూరు ఓ.సి, జి.డి.కె ఓ.సి, ఆర్.జి ఓ.సి-3, ఆర్.జి ఓ.సి-2, కె.టి.కె ఓ.సి-2, శ్రీరాంపూర్ ఓ.సీలలో ఓబీ తొలగిస్తున్న కొన్ని ఆఫ్ లోడింగ్ సంస్థల వారు లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నారనీ వెనుకబడిన లక్ష్యాల సాధనతో పాటు తాజాగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతీ ఆఫ్ లోడింగ్ సంస్థ ఎన్ని షవల్స్ ఎన్ని డంపర్లు వాడుతున్నాయి.. లక్ష్యాల సాధనకు ఎన్ని వాడాల్సి ఉంది..? అనే విషయాన్ని కూడా లోతుగా సమీక్షించా రు. ఇంకా కొత్త ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించిన ఓబీ తొలగిం పు ఆఫ్ లోడింగ్ టెండర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయా లని అధికారులను సంస్థ సీఎండీ ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి.వెంకన్న, జనరల్ మేనేజర్(కోఆర్డినేషన్ మార్కెటింగ్) టి.శ్రీనివాస్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు కార్పోరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజించాలి

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 12 (ప్రజా వీక్షణం)

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వదిలి మట్టి గణపతులనే పూజించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పర్యావరణ పరిరక్షణను కోరుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీయూడబ్ల్యూజే) తాడేపల్లిగూడెం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. వినాయక చవితిని పురస్కరించుకుని స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ సభ్యులకు జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాలు, చవితి వ్రత పుస్తకాలను ఆయన శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా చూడవచ్చన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో జలవనరులు కలుషితమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.చంద్రశేఖరం, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మైలవరపు రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కొడమంచిలి ఆశీర్వాదాలు, ఉపాధ్యక్షుడు షేక్ ఖాదర్ మహీధీన్, పూర్వాధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ, కోశాధికారి కాసాని వెంకటరత్నం, సహాయ కార్యదర్శి చిట్రోజు కృష్ణ, ఎన్నికల సహాయ అధికారి కుదుళ్ల నారాయణరావు, కార్యవర్గ సభ్యులు ఎన్.ఎల్లారావు, మణికంఠ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచం గర్వించదగిన మేధావి సీతారాం ఏచూరి

### - పార్లమెంటులోనూ ప్రజా పోరాటాల్లోనూ ఏచూరి పాత్ర మరువలేనిది

### - సీతారాం ఏచూరి వర్ధంతి సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 12(ప్రజా వీక్షణం):

ప్రపంచం గర్వించదగిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సిపిఎం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో శనివారం సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం బండారు రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రతిసారీ ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించిన వ్యక్తి ఏచూరి అన్నారు. కార్మికులు రైతులు పేదలు అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఎర్రజెండా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. మార్క్సిజాన్ని కేవలం అధ్యయనం చేయకుండా ఆ సిద్ధాంతాన్ని ప్రజాజీవితంలో ఆచరణకు తీసుకువచ్చిన దార్శనికుడు సీతారాం ఏచూరి అన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడిగా మార్క్సిస్టు సిద్ధాంతవేత్తగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన ఏచూరి గురించి తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదనీ తెలిపారు. ప్రజా సమస్యలపై పదునైన వాదన మార్క్సిజంపై లోతైన అధ్యయనం ప్రజా ఉద్యమాల పట్ల అచంచలమైన నిబద్ధత ఆయన రాజకీయ జీవితానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయనీ అన్నారు. లౌకిక విలువల రక్షణకై పోరాడిన నేత సీతారాం ఏచూరి ప్రజాస్వామ్య భారత దేశాన్ని లౌకిక విలువలు కాపాడటంలో ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. సిపిఎం నేత బండారు రవికుమార్ అన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతి సందర్భంలో ఏచూరి దిక్సూచిగా వ్యవహరించాడని తెలిపారు. పార్లమెంటు లోపల పార్లమెంటు వెలుపల ప్రజా సమస్యలను జోడించి పోరాడిన



యోధుడు ఏచూరి అని అన్నారు. విద్యార్థి దశలోనే ప్రధాన మంత్రిని ప్రశ్నించిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. ప్రస్తుత భారత దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి రాజ్యాంగ విలువలకు ప్రమాదం పొంచి ఉందని ఏచూరి తన తుది శ్వాస వరకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారని లౌకిక శక్తులను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా లౌకిక విలువల రక్షణకై ఏచూరి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నవరపు సత్యనారాయణ ఏం జ్యోతి ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య బ్రహ్మాచారి లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ ఎస్ఏ నబి దొడ్డ రవికుమార్ గడ్డం స్వామి నిమ్మల వెంకన్న వీర్ల రమేష్ పద్మ చిలకమ్మ కొండబోయిన వెంకటేశ్వర్లు భూక్య రమేష్ కోబల్ సాంబశివ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గిరిజన నేతలతో కేటీఆర్ భేటీ: తాజా రాజకీయ పరిణామాలపై కీలక చర్చ!

### గిరిజనుల సమస్యలపై కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం.. తెలంగాణ భవన్‌లో ఘనంగా 'మాటా-మంతి' కార్యక్రమం!

### కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు !

అశ్వారావుపేట సెప్టెంబర్ 12(ప్రజా వీక్షణం):

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ గిరిజన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తెలంగాణ భవన్‌లో ప్రత్యేకంగా 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గాల్లోని పరిస్థితులు, మరియు భవిష్యత్ కార్యాచరణపై నేతలతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గిరిజన తండాలు మరియు గూడేల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరత, ఇతర స్థానిక సమస్యలపై కేటీఆర్ గారు నేతలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమాలు, కార్యక్రమాలపై నేతలకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని, ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న అలసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం సందర్భంగా అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ (ట్రికార్) చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలం, క్యాడర్ పనితీరును కేటీఆర్‌కు వివరించారు. నియోజకవర్గంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు చర్చించారు. అలాగే గిరిజనులకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సంక్షేమం మరియు హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని ఈ సమావేశం ద్వారా నేతలు స్పష్టం చేశారు.



# తాడికలపూడిలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు సీఐ సుభాష్, ఎస్ఐ వల్లిపద్మ కౌన్సెలింగ్:.... ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపు

తాడికలపూడి: సెప్టెంబర్ 12(ప్రజా వీక్షణం)

రాబోయే వినాయక చవితి వేడుకలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు తాడికలపూడి శివాలయం వద్ద గణేష్ విగ్రహాల నిర్వాహకులతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పండుగను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ నిబంధనలపై నిర్వాహకులకు ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సుభాష్, తాడికలపూడి సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) వల్లిపద్మ పాల్గొని ఉత్సవ కమిటీ సభ్యులకు పలు కీలక సూచనలు, భద్రతా చర్యలకు సంబంధించిన ఆదేశాలను తెలియజేశారు. విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రతి మండపం తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా భద్రత నిమిత్తం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ కలిసిమెలిసి, ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. పండుగ విజయవంతంగా ముగిసేందుకు నిర్వాహకులందరూ పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని కోరారు.



# హైదరాబాద్‌లో విషాదం: సెల్‌ఫోన్ రిపేర్‌కు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం!

### అమీర్‌పేట్‌లో ఆర్టీసీ బస్సు రూపంలో కబలించిన మృత్యువు.. క్షణాల్లో నిండు ప్రాణం బలి!

ఆంధ్రప్రదేశ్ సెప్టెంబర్ 12(ప్రజా వీక్షణం)

సాధారణంగా ప్రతిరోజు జరిగే పనుల్లో భాగంగానే ఆ యువతి తన ఆఫీస్‌లో అనుమతి తీసుకుని బయటకు వెళ్లింది. చేతిలో ఉన్న చిన్న సెల్‌ఫోన్ రిపేర్ పని ముగించుకుని వెంటనే తిరిగి విధులకు హాజరు కావాలనుకుంది. కానీ, విధి మరోలా తలచింది. అమీర్‌పేట్ రద్దీ రోడ్డుపై ఆర్టీసీ బస్సు రూపంలో దూసుకొచ్చిన మృత్యువు ఆమె ప్రాణాలను అనూహ్యంగా బలిగొంది. ఈ హృదయ విదారక ఘటన నగరంలోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనకు సంబంధించి పంజాగుట్ట పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా, ప్రసిద్ధ వ్యాపార కేంద్రమైన భీమవరం పట్టణానికి చెందిన వి. హేమదుర్గ (26) ఉపాధి వెతుక్కుంటూ భాగ్యనగరానికి వలస వచ్చింది. ఇక్కడ ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఆశ్రయం పొందుతూ బంజారాహిల్స్‌లోని ఒక ప్రతిష్టాత్మక కార్ల కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. తన భవిష్యత్తును తీర్చిదిద్దుకునే ప్రయత్నంలో ఉన్న ఆమె, ఆ రోజు తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం అత్యవసరంగా సెల్‌ఫోన్ రిపేర్ చేయించుకోవాల్సి రావడంతో తన కార్యాలయంలో ప్రత్యేకంగా పర్మిషన్ తీసుకుంది. ఆ తర్వాత అమీర్‌పేట్‌కు వెళ్లేందుకు ఒక ర్యాపిడో బైక్‌ను ఆశ్రయించి బయలుదేరింది. అమీర్‌పేట్‌లోని బిగ్‌బజార్ వెనుక గేట్ సమీపంలోకి వారు చేరుకునే సమయానికి, అదే మార్గంలో వేగంగా దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు వారు ప్రయాణిస్తున్న ర్యాపిడో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాద ధాటికి హేమదుర్గ రోడ్డుపై పడిపోవడంతో, తీవ్ర గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పంజాగుట్ట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం



తరలించారు. ఈ దుర్ఘటనకు కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ షేక్ అన్వర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు పంజాగుట్ట పోలీసులు వెల్లడించారు. ఫోన్ రిపేర్ కోసం బయలుదేరిన కూతురు విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో మరియు తోటి ఉద్యోగులలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి రూ.42 లక్షల పరిహారం

నందిగామ, సెప్టెంబర్ 12 ప్రజా విక్షణం

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 2019లో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్న శనగపాడు రమణ మృతి చెందిన ఘటనకు సంబంధించి ఆయన కుటుంబానికి రూ. 42 లక్షల పరిహారం అందజేశారు. ఈ కేసుకు సంబంధించి నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టులో నడుస్తున్న ఎం వి ఓ పీ 50/2019 కేసులో భాగంగా, కోర్టు ఆదేశాల మేరకు ఇరు పక్షాల కక్షిదారులు, వారి న్యాయవాదుల సమక్షంలో నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 42,00,000 (నలభై రెండు లక్షల రూపాయలు) చెక్కును అందజేశారు. ఆర్టీసీ తరపున పరిహారం అందజేసే ప్రక్రియలో న్యాయవాది చిరుమామిళ్ల శ్రీనివాసరావు సహాయం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరీ ముల్లా, బార్ అసోసియేషన్ సెక్రటరీ చేరుకుమల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.




# నందిగామ ప్రజలకు వైద్య భరోసా.. రూ.1.40 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ప్రారంభం

### ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తూ.. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన పరీక్షలు అందుబాటులోకి.... ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో రూ. 1.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పబ్లిక్ హెల్త్ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వైద్య సిబ్బంది, కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందించే వైద్య పరీక్షలు, సౌకర్యాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకే చోట అనేక రకాల వైద్య పరీక్షలు నూతన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ద్వారా ప్రజలకు అవసరమైన అనేక రకాల రక్త, మూత్ర, బయోకెమికల్ తదితర వైద్య పరీక్షలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా పేద, సామాన్య ప్రజలు ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలకు వెళ్లి అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన అవసరం తగ్గుతుంది. ప్రాథమిక ఆరోగ్య పరీక్షల నుంచి వ్యాధుల నిర్ధారణకు అవసరమైన వివిధ పరీక్షలను ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమయానికి వ్యాధులను గుర్తించి, త్వరగా చికిత్స ప్రారంభించేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడనుంది. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నందిగామ నియోజకవర్గంలో వైద్య రంగానికి మరింత



ప్రాధాన్యత కల్పిస్తూ డివిఆర్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఆసుపత్రి విస్తరణ, అదనపు వైద్య సదుపాయాల కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడా రాజీ లేకుండా ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం. ప్రతి గ్రామానికి అందుబాటులో ఆరోగ్య సేవలు అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ అందుబాటులోకి రావడంతో నందిగామ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలగనుంది. ఖరీదైన వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి తగ్గడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందే అవకాశం మరింత సులభతరం కానుంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, నందిగామ నియోజకవర్గ అభివృద్ధిలో వైద్య రంగాన్ని కీలక భాగంగా తీసుకుని పనిచేస్తున్నామని సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి: ముద్దం నర్సింహ యాదవ్

### -- ఓల్డ్ బోయిన్‌పల్లిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పరిశీలన

బోయిన పల్లి, సెప్టెంబర్ 12: (ప్రజావీక్షణం)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ పరిధిలో ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరి పేరు, వివరాలు సక్రమంగా ఉండేలా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఓల్డ్ బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి ప్రక్రియకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల నుంచి స్వీకరిస్తున్న వివరాలు, అవసరమైన పత్రాల సమర్పణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఎంతో విలువైనదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపైనా ఉందని అన్నారు. ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పని సరిగా పరిశీలించు కోవాలని సూచించారు. పేరులో చిరునామా లో లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని కోరారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అవసర మైన పత్రాలను సకాలంలో సమర్పించి, ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యం కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పుడే తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఓటు మన హక్కు.. మన భవిష్యత్తుకు బలం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలి. ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను ప్రతి ఒక్కరూ స్వయంగా పరిశీలించుకోవాలి" అని ముద్దం నర్సింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# ఎస్సార్ యూనివర్సిటీ నిర్మాణంలో ప్రమాదం.. జార్ఖండ్ కార్మికుడు మృతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఎస్సార్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదవశాత్తు ఇనుప రాడ్ తలకు గుచ్చుకోవడం తో జార్ఖండ్‌కు చెందిన పప్పు కుమార్ (31) మృతి చెందాడు. ఈ నెల 9న జరి గిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని ఎంజీఎం, అనంతరం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ 10న రాత్రి మృతి చెందాడు. మృతుడి సోదరుడు గుడ్డు భయ్యా ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.



# సీఎం సహాయనిధి ద్వారా 106 మంది లబ్ధిదారులకు రూ.64.19 లక్షల ఆర్థిక సాయం

## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ సెప్టెంబర్ 11 ( ప్రజా వీక్షణం )**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ: సీఎం సహాయనిధి అంటే కేవలం ఆర్థిక సహాయం కాదని. ఆపదలో ఉన్న కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించే భరోసా అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం, వారి కన్నీళ్లు తుడవడం, సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు శుక్రవారం కూటమి నేతలతో కలిసి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.64,19,305 విలువైన చెక్కులను 106 మంది లబ్ధిదారులకు తంగిరాల సౌమ్య నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని సౌమ్య తెలిపారు. అనారోగ్యం,వైద్య ఖర్చులు వంటి అనుకోని పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు.ప్రజల కష్టాలను తెలుసుకుని.వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తాం అని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.నందిగామ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తన వంతు సహకారం అందిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో సంక్షేమం పేరుతో జరిగిన రాజకీయాలకు భిన్నంగా.. కూటమి ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అందిస్తోందని కూటమి నేతలు పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# సీఎం రేవంత్ రెడ్డి సహకారం.. బండి రమేష్ చొరవతో రూ.3.32 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

## -- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**బోయినపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం):**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులను భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా లభించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సహకారం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ చొరవతో బోయినపల్లి సర్కిల్ పరిధికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.3,32,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి.వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ బోయినపల్లి సర్కిల్ పరిధికి చెందిన పలువురు బాధితులు కూకట్‌పల్లిలోని హేమదుర్గ భవన్‌లో ఉన్న బండి రమేష్ కార్యాలయాన్ని సంప్రదించారు. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న బండి రమేష్, లబ్ధిదారుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకున్నారు.

**-- ఆరుగురు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ......**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, బండి రమేష్ కృషి ఫలితంగా మంజూరైన చెక్కులను శనివారం హేమదుర్గ భవన్‌లోని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాల ప్రకారం పొట్టేటి గౌతమి, కేర్ ఆఫ్ పొట్టేటి రవీందర్ --- రూ.60,000 గౌసియా బేగం, కుమార్తె మొహమ్మద్ దస్తగిరి ---




రూ.50,000 తమ్మిరి కృష్ణవేణి, కేర్ ఆఫ్ రామాచారి --- రూ.60,000 దేవుళ్ల నీలం రాజు, కుమారుడు దేవుళ్ల ప్రకాష్ --- రూ.60,000 కడిపప్పుల్ ఫ్రాన్సిస్, కుమారుడు వెంకట రత్నం --- రూ.42,500 మండల చంద్రకళ, కేర్ ఆఫ్ రామిరెడ్డి --- రూ.60,000 కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ అండ ప్రభుత్వ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన బండి రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవడం తమకు ఎంతో ధైర్యాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, నాగార్జున, శివ చౌదరి, నలినీ కాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం: కొత్త పెన్షన్ల దరఖాస్తు గడువును వెంటనే పెంచాలి!

## సెలవుల కారణంగా ఆగిపోయిన ఆన్‌లైన్ ప్రక్రియ

## కుల ధృవీకరణ పత్రాలు రాక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, వికలాంగులు

## అధికారులను కోరిన కొయ్యలగూడెం 10వ వార్డు మాజీ సభ్యులు పూలపల్లి రవికుమార్

**కొయ్యలగూడెం, సెప్టెంబర్ 12:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని కొయ్యలగూడెం మండలంలో కొత్త పింఛన్ల (పెన్షన్ల) దరఖాస్తుల ప్రక్రియలో వస్తున్న ఆటంకాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి దరఖాస్తు గడువును పొడిగించాలని కొయ్యలగూడెం గ్రామపంచాయతీ 10వ వార్డు మాజీ వార్డ్ సభ్యులు పూలపల్లి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. సమాజంలోని బలహీన వర్గాలైన వృద్ధులు, దివ్యాంగులు (వికలాంగులు), భర్తను కోల్పోయిన మహిళలు (వితంతువులు) వంటి నిరుపేదలకు కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిన విషయం విదితమే. అయితే, క్షేత్రస్థాయిలో అమలవుతున్న ఈ ప్రక్రియలో కొన్ని సాంకేతిక మరియు కాలపరిమితి సమస్యల వల్ల అర్హులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త పెన్షన్ల ఆన్‌లైన్ నమోదు కోసం అధికారులు గతంలో ఈ నెల 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు గడువుగా ప్రకటించారు. అయితే ఈ నిర్ణీత వ్యవధి మధ్యలో శనివారం, ఆదివారం వంటి సాధారణ వారాంతపు సెలవులతో పాటు, ఇతర సెలవులు వరుసగా రావడం జరిగిందని రవికుమార్ గుర్తుచేశారు. ఈ సెలవుల కారణంగా మీ-సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సేవలు మరియు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడటంతో లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కేటాయించిన తక్కువ రోజుల్లో ఈ సెలవులు కూడా కలిసి రావడంతో అనేక మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెన్షన్ దరఖాస్తులకు అత్యంత కీలకమైన పత్రాలలో కుల ధృవీకరణ పత్రాలు (క్యాస్ట్ సర్టిఫికెట్లు) ప్రధానమైనవి. అయితే కొయ్యలగూడెంలోని చాలా మంది నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు మరియు భర్త లేని మహిళలకు సంబంధించిన క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇంకా పూర్తి కాలేదని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ వివిధ కారణాల వల్ల అవి చేతికి



రాలేదని రవికుమార్ పేర్కొన్నారు. సరైన ధృవీకరణ పత్రాలు అందుబాటులో లేకపోవడం వల్లే గడువులోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని లబ్ధిదారులు తమ బాధను తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు.అర్హులైన ఏ ఒక్క పేదవాడు కూడా కేవలం గడువు ముగిసిందన్న కారణంతో లేక సర్టిఫికెట్లు అందలేదన్న ఉద్దేశంతో సంక్షేమ పథకానికి దూరం కకూడదనే ఉద్దేశంతో అధికారులకు ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పూలపల్లి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న అధికారులు ఈ ప్రత్యేక పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. సెలవు దినాలను మినహాయించి, సర్టిఫికెట్లు పూర్తి కావడా నికి తగిన సమయం ఇచ్చేలా పెన్షన్ ఆన్‌లైన్ దరఖాస్తు గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని ఆయన అధికా రులను మరోసారి సాష్టాంగంగా, గట్టిగా కోరారు. ప్రభుత్వం మరియు సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి గడువు పెంపుపై ప్రకటన చేయాలని గ్రామ ప్రజలు కూడా కోరుకుంటున్నారు.

# ప్రకృతి ఒడిలో పండుగ సంబురం.. కొయ్యలగూడెంలో మానవతా ఆధ్వర్యంలో 700 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ!

## ముప్పనపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ కోసం విశేష కృషి

**కొయ్యలగూడెం, సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం):**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెం మండలం కేంద్రంలో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం జరిగింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో జలవనరులు, నేల కాలుష్యం బారిన పడుతున్న తరుణంలో, భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడాలనే ఉద్దేశంతో 'మానవతా' సంస్థ ముందుకు వచ్చింది. కొయ్యలగూడెం గణపతి సెంటర్ వద్ద మానవతా శాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.అలాగే కొయ్యలగూడెం మండలం మానవతా మండల మాజీ అధ్యక్షులు ముప్పయినపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో రసాయన రంగులతో కూడిన విగ్రహాల వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, మట్టితో తయారుచేసిన విఘ్నేశ్వరుడిని పూజించడం ద్వారానే ప్రకృతికి మేలు జరుగుతుందని ఆయన ప్రజలకు బలమైన పిలుపునిచ్చారు. గ్రామాల్లో విస్తృతంగా పంపిణీ:కేవలం కొయ్యల గూడెం పట్టణానికే పరిమితం కాకుండా, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఈ మట్టి విగ్రహాలను చేరవేశారు. అంకాల గూడెం, బయనగూడెం, దిప్పకాయలపాడు తదితర పరిసర ప్రాంతాల ప్రజలకు సుమారు 700 మట్టి విగ్రహాలను అంద జేసి, పర్యావరణ హితమైన గణపతి వేడు కలను జరుపుకోవాలని అవగాహన కల్పించారు.అంతేకాకుండా పర్యావరణ హితమైన ఈ బృహత్తర కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సంస్థ ప్రతినిధులు క్రియాశీలకంగా పాల్గొని విజయవంతం చేశారు. ఏడుకొండలు, శ్రీను, చవ్వా రాము, సీనియర్ సభ్యులు టెలిఫోన్ శేఖర్, చంటి, ఉమా, సూర్యారావు, వంటే తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని ప్రజలకు విగ్రహాలను పంపిణీ చేయడంలో సహకరించారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...

## బిజెపి సీనియర్ నాయకులు డా కొత్తపల్లి శ్రీనివాస్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పిలుపు మేరకు ఖానాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూం234 సంవత్సరాల నిజాం నిరంకుశ పరిపాలననుండి, రజాకార్ల అరాచకాల నుండి ఎంతోమంది పోరాట యోధుల ప్రాణ త్యాగాల ద్వారా , ఉక్కుమనిషి సర్దార్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా, తెలంగాణ ప్రాంతం విముక్తి పొందిన సెప్టెంబర్ 17వ తేదీని ప్రభుత్వం ఎటువంటి ఓటు బ్యాంకు రాజకీయాలు లేకుండా అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం గా నిర్వహించాలని వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని వారి పోరాట పటిమను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి బిజెపి నిరంతరం శ్రమిస్తుందని తెలంగాణ సమాజానికి నిజమైన స్వేచ్ఛ, ప్రజాస్వామ్య బద్ధమైన పాలన మరియు సమగ్ర అభివృద్ధి ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని అన్నారు ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వానికి 7 డిమాండ్లు చేశారు 1. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచందినం మండల స్థాయి లో అధికారికముగా నిర్వహించాలి 2. హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి 3. నిజాం పాలనపై



తెలంగాణ ప్రజల పోరాటం నేపథ్యానికి సంబంధించిన మ్యూజియం ఏర్పాటు చేయాలని 4. అన్ని జిల్లాలలో తెలంగాణ విమోచన స్మారక కేంద్రాలను ఏర్పాటు చేయాలని 5. నిజాం నిరంకుశ పాలన , పోరాట యోధుల చరిత్రను , రజాకార్ల చరిత్రను పాఠ్యాంశము గా చేర్చాలి 6. ప్రభావిత ప్రాంతాలలో స్మారక స్తంభాలను ఏర్పాటు చేయాలి 7.తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, జిల్లా కార్యదర్శి మదిర శ్రీనివాస్,బీజేపీ నాయకులు బండిపెల్లి ప్రకాష్,ఎనగందుల నారాయణ,సందుపట్ల శ్రవణ్, ఆసం సాయి కృష్ణ,బత్తుల నారాయణ, అడిదెల మహేష్,గోదాపురం సందీప్, తదితరులు పాల్గొన్నారు

# గణపతి నవరాత్రుల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

## బూరుగుపల్లి విజయ్ కుమార్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజా వీక్షణం న్యూస్)**



గణపతి నవరాత్రి ఉత్సవా ల్లో మట్టి గణపతి విగ్రహాల ను ప్రతిష్ఠించి పూజించ డం ద్వారా పర్యావరణ పరి రక్షణకు తోడ్పడాలని అనంతసాగర్ గ్రామానికి చెందిన బూరుగుపల్లి విజయ్‌కుమార్ సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతిఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించా లనికోరారు. రసాయనాల తో తయారు చేసిన విగ్రహాలను చెరువు ల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై జల చరాలు, పశువులు, పక్షు లు, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు .భవిష్యత్ తరాలకు స్వచ్ఛ మైన గాలి, నీరు, భూమిని అందించేందుకు ప్రజలం దరూ పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మట్టి గణపతిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, పాడి పంటలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లా లని ఆకాంక్షించారు.

# తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రెండవ విడత దళిత బంద్ రిలే దీక్షలు.

**హుజురాబాద్, సెప్టెంబర్12 ( ప్రజా వీక్షణం టౌన్):**

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రక్షణ సేన నాయకుడు బండి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రెండవ విడత దళిత బంద్ రిలే దీక్షలు. శనివారం ప్రారంభించారు. దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు వెంటనే డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హుజరాబాద్ నుండే దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా గత ప్రభుత్వం బి ఆర్ఎస్ హుజురాబాద్ లోనే ప్రారంభించారు. నియోజకవర్గ లబ్ధిదారులకు మొండిచేయి చూపించారని ఆవేద వ్యక్తం చేశారు. దళితా బంధు అసలే రాని వాళ్ళకు కూడా దళిత బంధు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. దళితుల ఓట్లతో ఎమ్మెల్యే గెలిచిన వారి కౌశిక్ రెడ్డి దళితుల పట్ల కపట ప్రేమ వలకబోస్తున్నారని అన్నారు. దళితులపై ఎమ్మెల్యే కౌశివరెడ్డికి ప్రేమ ఉంటే వెంటనే దీక్ష శుభ్రం వద్దకు వచ్చి మాకు మద్దతుగా నిలవాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వలితల ప్రణవ బాబు ప్రెస్ మీట్ లో దళితులకు రెండో విడత అకౌంట్లో పడ్డ అమౌంటు ఎటు వెళ్లలేదని ప్రలోభాలు పలుకుతున్నారే తప్ప వాటిని ఎందుకు లబ్ధిదారులకు రిలీజ్ చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేయడమే తప్ప వారికి న్యాయం చేసిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే లబ్ధిదారులకు దళిత బంధు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బుర్ర నటరాజ్,సురేష్, సంతోష్,సల్మా,రాజ్ కుమార్ తో పాటు 200 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.




# కొత్తపల్లిలో నిమజ్జన ఏర్పాట్లు వేగవంతం

**ప్రత్యామ్నాయ స్థలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు**

**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు: 17వ డివిజన్ వేముల కవిత చంద్రశేఖర్.**

**కరీంనగర్, కొత్తపల్లి మండలం: సెప్టెంబర్ 11**

**ప్రజా వీక్షణం**

వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించేందుకు కొత్తపల్లిలో ప్రత్యామ్నాయ నిమజ్జన స్థలంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. నిమజ్జ నానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు అవసరమైన చర్యలు చేపడుతు న్నారు. గతం లో.కొత్తపల్లి బస్టాండ్ సమీపం లోని అంబేద్కర్ చౌరస్తా వెనుక, కొత్తపల్లి చెరువు పరిసర ప్రాంతంలో ఉన్న స్థలాన్ని గత కొన్ని సంవత్సరాలుగా స్థాని కులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం వినియోగిస్తూ వస్తున్నారు. అయితే సదరు స్థలం తనకు సంబంధించినదని పేర్కొంటూ వినియోగంపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో పాటు, ఈ అంశంపై న్యాయపరమైన చర్యలు కూడా జరిగి నట్లు సమాచారం. స్థలాన్ని నిమజ్జ నానికి వినియోగించాల్సి వస్తే ప్రత్యా మ్నాయంగా మరో స్థలం కేటాయి ంచాలని సంబంధిత వ్యక్తి కోరినట్లు తెలుస్తోంది.అదే సమయంలో సదరు ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండడం గమనార్హం. ఈ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్‌లో నిమజ్జన కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటు చేయా లని అధికారులు నిర్ణయించారు.దీంతో కొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సమీపంలోని ప్రాంతాన్ని ప్రత్యామ్నాయ నిమజ్జన స్థలంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ నిధులతో అక్కడ బతుకమ్మ ఘాట్ నిర్మాణంతో



పాటు వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు కొనసాగుతున్నాయి.మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికా ర్పొరేటర్ సూచనల మేరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ , సంబంధిత మున్సిపల్ అధికారులు, మేయర్ సూచన లతో నిమజ్జన స్థలంలో అవస రమైన పనులను వేగవంతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ నిధులతో వసతులు ఏర్పాటు చేస్తు న్నామని తెలుపడం జరిగింది. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, భక్తులు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశు ధ్యం, లైటింగ్ తదితర ఏర్పాట్లను ముం దుగానే పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మున్సిపల్, పోలీస్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# జిల్లాలో ప్రశాంతంగా నిమజ్జనోత్సావాన్ని నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**జయశంకర్ భూపాలపల్లి. ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 12:**

జిల్లాలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం, ఘన్‌పూర్ తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, విధులపై వివిధ శాఖలకు బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక, ఈతగాళ్ల సేవలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విగ్రహాలు నిమజ్జన సమయంలో ట్రాఫిక్ అంతరాయం రాకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 23, 24 తేదీల్లో మహదేవ్‌పూర్, కాటారం మండలాల నుంచి ఇసుక రవాణా వాహనాల రాకపోకలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కాళేశ్వరం, ఘన్‌పూర్ నిమజ్జన ప్రాంతాల్లో నిరంతర విద్యుత్, మైక్ సిస్టమ్, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు కల్పించాలని పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మత్స్య, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో నిపుణులైన ఈతగాళ్లను, ఫైర్ ఇంజన్లను నిమజ్జన ఘాట్ల వద్ద అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. కాళేశ్వరం, ఘన్‌పూర్‌తో పాటు కాటారం ప్రధాన జంక్షన్ వద్ద అంబులెన్స్‌లతో కూడిన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని వైద్యారోగ్య శాఖకు సూచించారు.విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన మేరకు క్రేన్లు, జనరేటర్లు, డీజిల్ నిల్వలు, భద్రత ఏర్పాటు చేయాలని నీటిపారుదల, సింగరేణి, జెన్‌కో అధికారులకు సూచించారు. విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తరలించే మార్గాల్లో గుంతలు లేకుండా పూడ్చాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు.నిమజ్జన




కార్యక్రమం పూర్తయ్యే వరకు జిల్లాలోని వైన్‌షాపులు, బార్లు మూసివేసేలా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వినాయక మండలి నిర్వాహకులు, భక్తులు, ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటిస్తూ పోలీసు, ఇతర శాఖల అధికారులు సూచించే మార్గదర్శకాలను అనుసరించాలని ఆయన స్పష్టంచేశారు.

# మట్టి గణపతులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం.

**జయశంకర్ భూపాలపల్లి. ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 12:**

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) మరియు అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ కార్యాలయంలో నిర్వహించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి మరియు ఏఈఎస్ డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో, జిల్లా అటవీ అధికారి జి. కిష్టా గౌడ్ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డీ ఎఫ్ ఓ జి. కిష్టా గౌడ్, మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (POP) విగ్రహాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే వినియోగించాలని సూచించారు. అనంతరం ప్రజలకు, సిబ్బందికి సుమారు 400 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పలకొండ, ఎఫ్ డీ ఓ మరియు రేంజర్ సృజన కుమారి,భూపాలపల్లి, ఇతర అటవీ అధికారులు మరియు టీజీపీసీబీ సిబ్బంది పాల్గొన్నారు.




# నూతనంగా ఎన్నికైన జిన్నింగ్ మిల్స్ సంఘం ప్రతినిధులకు ఘన సన్మానం..

**జమ్మికుంట, ప్రజా వీక్షణం సెప్టెంబర్ 12..**

రాష్ట్ర కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన దొణకొండ మల్లారెడ్డి, జిల్లా కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్,లను అడ్తి దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.స్థానిక అడ్తి దారుల సంక్షేమ సంఘ భవనంలో సంఘ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ. పదవులు పొందిన ఇద్దరు నాయకులు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు పూర్వవైభవం తీసుకురావడానికి తమవంతు కృషి చేయాలని కోరారు. వర్తకులు, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యాపారులు, అడ్తి దారులు, దాడ్వాయిలు, హమాలీలు మరియు సంఘ సభ్యులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణల సకల జనుల సమ్మెకు 15 ఏళ్లు

## - ఏకబిగిన 42 రోజుల పాటు జరిగిన సమ్మె

## - తెలంగాణ ప్రజల్లో నాటుకుని ఉన్న ప్రత్యేక రాష్ట్ర కాంక్షను బలంగా చాటిన సమ్మె





తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెకు అత్యంత ప్రాముఖ్యం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా దాదాపుగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సేవలు నిలిచిపోయాయి. ఉద్యోగులంతా రోడ్డెక్కారు. ఏకబిగిన 42 రోజుల పాటు జరిగిన ఈ సమ్మె తెలంగాణ ప్రజల్లో నాటుకుని ఉన్న ప్రత్యేక రాష్ట్ర కాంక్షను బలంగా చాటింది. ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా ప్రభుత్వ రవాణా సేవలు కూడా నిలిచిపోయాయి. ప్రైవేట్ రవాణా కూడా ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, సింగరేణి కార్మికులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు, విద్యుత్ సంస్థ ఉద్యోగులు సకలజనుల సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె జరిగి నేటికి సరిగ్గా 14 ఏళ్లు నిండాయి. 2011 సెప్టెంబర్ 13న ప్రారంభమైన ఈ సమ్మెలో ఉద్యోగ సంఘాల నేతలే కీలక భూమిక పోషించారు. సెప్టెంబర్ 12న రాత్రి 12 గంటలకు సమ్మె ప్రారంభమైంది. ఇందులో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విధులకు హాజరుకాని ఉద్యోగుల వేతనాల్లో కోత విధించేందుకు జీఓ నం. 177ని అమ లు చేయాలని పేర్కొన్నారు. జేఏసీలోని ప్రధాన భాగస్వా మ్య పక్షాలైన టీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీలు సమ్మెకు మద్దతిచ్చాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ సంఘాలు సమ్మె సైరన్ మోగించడంతోపాటు దాదాపు 4 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. వీరితోపాటు విద్యార్థులు, కవులు, కళాకారులు ఇలా యావత్ తెలంగాణ సమ్మెలో పాల్గొన్నది. ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు పడ్డాయి. బడిపిల్లలు రోడ్డెక్కారు. ఉద్యోగులు విధులు, లాయర్లు కోర్టులు బహిష్కరించారు.

## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు

### ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదారాబాద్, సెప్టెంబర్ 12( ప్రజా వీక్షణం):**

తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పించన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పించన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కువకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక గీత, చేనేత, ఫైలిరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పింఛన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త ఫించన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

## బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ...

### తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహణ

### కొండా సురేఖ తొలగింపుపై తలసాని తీవ్ర సెటైర్లు

### సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగానూ వ్యంగ్యాస్త్రాలు

### 100 రోజుల హామీల అమలుపైనా చురకలు

**హైదారాబాద్, సెప్టెంబర్ 12( ప్రజా వీక్షణం):**

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. బీసీ బిడ్డనైన నేను సీఎం అయ్యాక, ఆమెను కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?'' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా'' అంటూ ఎద్దేవా చేశారు. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల ప్రవర్తన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు పట్టుబట్టినందుకు గాను, సెప్టెంబర్ 9న కేటీఆర్ తో సహా 22 మంది ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు నిరసనగానే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ వేదికపై, ప్రభుత్వం చర్చకు అనుమతించని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

## 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

### నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్..

### త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల

**హైదారాబాద్, సెప్టెంబర్ 12( ప్రజా వీక్షణం):**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాత 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు. 544 ఖాళీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని అభ్యర్థులు గుర్తించాలని కమిషన్ సూచించింది.

## మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 12:**

హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్ ని పద్మశాలి సంఘం నాయకులు, కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి సంఘం ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరభద్ర అనిల్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్ గూడెం వెంకటరమణ, ఎల్. రమణ, గుండు సుధారాణి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ వలస నీలయ్య, మాజీ సర్పంచ్ మేముని వెంకటటేస్వామి, సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ సర్పంచ్ రామ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులకు, కార్యక్రమంలో పాల్గొన్న కుల బాంధవులకు వొడ్నాల శ్రీనివాస్ కృతజ్ఞతాభినందనలు తెలిపారు.



## సుద్దాలకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం

### సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం

### ఈనెల 22న కరీంనగర్‌లో పురస్కారం ప్రదానం

**హైదారాబాద్, సెప్టెంబర్ 12( ప్రజా వీక్షణం):**

తెలుగు సాహిత్య రంగంలో ప్రముఖ కవి, జాతీయ స్థాయి సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. బుర్ర నర్సమ్మ-లింగారెడ్డి స్మారక తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కారం-2026కు ఆయనను ఎంపిక చేశారు. తెలుగు భాషా సంరక్షణ సంఘం-తెలంగాణ సాహితీ సంస్థ ఏటా ప్రదానం చేస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఈసారి సుద్దాల అశోక్ తేజను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. పురస్కార కమిటీ చైర్మన్, అవార్డు వ్యవస్థాపకుడు కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి, తెలుగు భాషా సంరక్షణ సంఘం-తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. తెలుగు భాష, సాహిత్యానికి విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో తెలంగాణ తెలుగు తేజం పురస్కారాన్ని ఏటా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కవిగా, సినీ గేయ రచయితగా సుద్దాల అశోక్ తేజ తెలుగు భాషకు విశిష్టమైన సేవలు అందిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సామాజిక జీవనాన్ని ప్రతిబింబించే సాహిత్య, సినీ రచనలతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కార ప్రదానోత్సవాన్ని ఈ నెల 22వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజకు పురస్కారాన్ని అందజేయనున్నారు. తెలుగు భాషకు తెలంగాణ మట్టిబిడ్డలు అందించిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు పురస్కార కమిటీ ప్రతినిధులు తెలిపారు. భాషా పరిరక్షణ, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న రచయితలు, కవులు, సాహితీవేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ పురస్కారాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సుద్దాల అశోక్ తేజ తెలుగు సాహిత్యంతో పాటు సినీ గేయ రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. సామాజిక అంశాలు, తెలంగాణ జీవన విధానం, ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించే అనేక రచనలకు ఆయన కలం అందించారు.

## మంథనిలో మంత్రి క్యాంపు కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడించిన బీజేపీ నాయకులు

### -24గంటల విద్యుత్ ఇస్తామన్న హామీ అమలు చేయాలి

### -మంథని విద్యుత్ డిఈ కి వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు, రైతులు

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 12:**

బీజేపీ రాష్ట్ర కమిటీ పార్టీ పిలుపు మేరకు, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా శనివారం మంథని పట్టణంలో ని అంబేద్కర్ చౌక్ వద్ద రైతులతో కలసి బీజేపీ నాయకులు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతు గోస కనిపించడం లేదా, 24గం కరెంటు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 7గంటల కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి అర్థం అవుతుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం లో రైతులు నీళ్ల కోసం ధర్నా చేయడం సిగ్గు చేటని, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. వెంటనే రాజీనామా చేయాలనీ, బీజేపీ పాలిత ప్రాంతాలను చేసి సిగ్గు తెచ్చుకోవాలి అన్నారు వెంటనే రైతులకు 24గంటల నాణ్యమైన కరెంటు అందించాలని లేదంటే మంత్రి క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు అనంతరం విద్యుత్ అధికారులకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపక సత్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నియోజకవర్గ కో కన్వీనర్ నంపెల్లి రమేష్, మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్, కొయ్యడ సతీష్, పగే రంజిత్, కొంద్రు లక్ష్మణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం, సీనియర్ నాయకు రాపర్తి సంతోష్, మట్ట శంకర్, మల్లారపు అరుణ్, చిలువేరు సతీష్, విశ్వాతేజ, సామల అశోక్, భానుప్రకాశ్, తొట్ల రాజు రైతులు , సాదుల రమేష్, జాన్నే శ్రీనివాస్, రాజు, ఓదెలు, వెంకటేష్, రామూర్తి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సంది మార్గమే సరియైన మార్గం

### సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 12:**

సంది మార్గమే సరియైన మార్గమని సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది అన్నారు. శనివారం మంథని కోర్టు ప్రాంగణం లో జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారం చేసుకొని సమయాన్ని అధా చేసు కోవాలని, దీని ద్వారా తీవ్ర మైన నేరాలకు సంబంధించిన కేసుల త్వరగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, ఏ పీపీ అర్ధ కుమార్, ఎ జిపీ ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు రఘోత్తం రెడ్డి, సువర్ణ చంద్ర శేఖర్, కటకం శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, అశోక్ రెడ్డి, వ్యాస్, మంథని ఎస్ఐ సందీప్, బ్యాంక్ అధికారులు, కక్షి దారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

13 ఆదివారం సెప్టెంబర్ 2026

www.prajaveekshanam.in




# ఇంగ్లాండ్ గడ్డపై పాక్‌కు ఘోర పరాభవం...

## మూడో టెస్టులోనూ పాకిస్థాన్‌కు ఓటమి

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసి పాకిస్థాన్‌కు ఘోర పరాభవాన్ని మిగిల్చింది. కెప్టెన్‌గా జో రూట్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత తొలి సిరీస్‌నే క్లీన్ స్వీప్ చేయడం గమనార్హం. తొలి రెండు టెస్టులతో పోలిస్తే.. మూడో టెస్టులో పాక్ కాస్త పోరాడినా ఓటమిని మాత్రం తప్పించుకోలేకపోయింది. దీంతో నాలుగు రోజుల్లోనే టెస్ట్ మ్యాచ్ ముగిసింది. 130 పరుగుల స్వల్ప లక్ష్యంతో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు పాకిస్థాన్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ షాక్ ఇచ్చాడు. తొలి బంతికే డకెట్‌ను డకౌట్‌గా వెనక్కి పంపిన అబ్బాస్, అదే ఓవర్లో ఎమిలియో గేని కూడా పెవిలియన్ చేర్చాడు. కేవలం 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్‌పై పాక్ పైచేయి సాధించినట్లు కనిపించింది. అబ్బాస్ తన కట్టుదిట్టమైన స్పెల్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.అయితే కెప్టెన్ జో రూట్, జోర్డాన్ కాక్స్ కలిసి ఇంగ్లాండ్‌ను ఆదుకున్నారు. పాకిస్థాన్ బౌలర్ల దాడిని తట్టుకుంటూ నెమ్మదిగా స్కోరు బోర్డును ముందుకు నడిపారు. ఈ క్రమంలో పాకిస్థాన్ చేసిన పొరపాట్లు రూట్‌కు బాగా కలిసివచ్చాయి. మహమ్మద్ అలీ బౌలింగ్‌లో రూట్ బంతిని వికెట్లపైకి ఆడుకున్నప్పటికీ అది నో-బాల్ కావడంతో బ్రతికిపోయాడు. ఆ తర్వాత స్లిప్‌లో క్యాచ్ డ్రాప్ అవ్వడంతో లభించిన అవకాశాలను రూట్ పూర్తిగా సద్వినియోగం చేసుకుని అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించాడు. ఒత్తిడిని జయించిన జో రూట్, జోర్డాన్ కాక్స్ మూడో వికెట్‌కు 100కు పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాక్స్ కూడా తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకుని ఇంగ్లాండ్ విజయాన్ని ఖరారు చేశాడు. చివరికి 24.2 ఓవర్లలో 130/2 పరుగులు చేసిన ఇంగ్లాండ్ సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ ఓటమితో పాకిస్థాన్ ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు గల్లంతయ్యాయి.

# నేడు ఆఫ్ఘనిస్తాన్ తో టీమిండియా టీ20

## ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం మ్యాచ్ సవాల్‌గా మారిన తుది జట్టు ఎంపిక

శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు ఇటీవలే జింబాబ్వే పర్యటనను దిగ్విజయంగా ముగించుకుంది. ఈ సిరీస్ ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లాండ్ లల్లో చవి చూసిన పరిపూర్ణ ఓటముల గాయాన్ని జింబాబ్వే సిరీస్ కొంతవరకు నయం చేయగలిగింది. ఇక.. మూడు టీ20 మ్యాచ్ ల సిరీస్ ఆడబోతోంది. ఆఫ్ఘనిస్తాన్ తో తలపడబోతోంది. ఈ మూడు మ్యాచ్ లకు ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యాన్ని ఇస్తోంది. అన్ని మ్యాచ్‌లు రాత్రి 7:30 గంటలకు ప్రారంభమౌతాయి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న టీమిండియా.. జింబాబ్వేపై సాధించిన విజయ పరంపరను కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. తుది జట్టును ఎంపిక చేయడం పెద్ద సవా వాల్‌గా మారింది. స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ జట్టులోకి తిరిగి రావడంతో ఈక్వేషన్లు మారాయి. జింబాబ్వే పర్యటనకు దూరమైన శాంసన్ ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 180.99 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 400 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీమిండియా ఓపెనింగ్ స్థానం కోసం గట్టి పోటీ నెలకొంది. జింబాబ్వే సిరీస్‌లో వరుసగా రెండు హాఫ్ సెంచరీలు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్న వైభవ్ సూర్యవంశీ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుత ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లో అతను కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. మొదటి మ్యాచ్‌లో అభిషేక్ రాణించకపోతే, మిగిలిన రెండింటికి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా పంపే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా ఓపెనర్ రేసులో ఉన్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్‌పై 270 పరుగుల రికార్డు ఇన్నింగ్స్‌తో ఇషాన్ తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. దీంతో అతను నాలుగో స్థానంలో ఆడే అవకాశాలు ఉన్నాయి. ఇక మిడిల్ ఆర్డర్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ జట్టుకు వెన్నెముకగా నిలవనున్నారు. ఆల్‌రౌండర్ కోటాలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై తర్జన భర్జన జరుగుతోంది. శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డిల్లో ఒకరికి అవకాశం దక్కొచ్చు. ఎవరిని ఆడిస్తారనేది పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

# చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి.

# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్

రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026-27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.



# బుమ్రాను ఎదుర్కొనేందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి

## ధీమా వ్యక్తం చేసిన ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్



గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వస్తున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడానికి తమ వద్ద ప్రత్యేక వ్యూహాలున్నాయని ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం (సెప్టెంబరు 13) అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్న తొలి టీ20కి ముందు జద్రాన్ మీడియాతో మాట్లాడాడు. బుమ్రా రాకతో భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారినప్పటికీ, అతడిని సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాడు. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. నాకు ఇష్టమైన ఫాస్ట్ బౌలర్ కూడా అతడే. అయితే మేం ఏ విషయాన్నీ క్లిష్టంగా మార్చుకోం. అతడి కోసం మా వద్ద మంచి ప్రణాళిక ఉంది. అతడి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాం. బుమ్రాతో పాటు భారత జట్టుపైనా మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం" అని జద్రాన్ తెలిపాడు. టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించామని జద్రాన్ వెల్లడించాడు. "ఐపీఎల్‌లో అతడిని ఎదుర్కొన్న మా జట్టు ఆటగాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించాం. ఇప్పటికే అతడి వీడియోలను విశ్లేషించాం. సరైన సమయంలో సరైన ప్రణాళికలను అమలు చేయడంపైనే మా దృష్టి ఉంది" అని వివరించాడు. భారత్‌లో ఆడటం తమకు కొత్తేమీ కాదని, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉందని జద్రాన్ అన్నాడు. "గతంలో టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌లతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాం. 2024లో బెంగళూరులో జరిగిన టీ20లో రెండు సూపర్ ఓవర్ల వరకు మ్యాచ్ సాగింది. భారత్‌పై మేం ఎప్పుడూ మెరుగైన క్రికెట్ ఆడాం. అయితే ఇప్పటివరకు వారిపై సిరీస్ గెలవలేదు. ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి సిరీస్ గెలవడమే మా లక్ష్యం" అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ నుంచి టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడంపై మాట్లాడుతూ, తమ మధ్య మంచి అవగాహన ఉందని, ఇది జట్టుకు మేలు చేస్తుందని తెలిపాడు. కొత్త కోచ్ రిచర్డ్ పైబస్ మార్గదర్శకత్వంలో జట్టు మరింత మెరుగవుతోందని, గతంలో తాము బలహీనంగా ఉన్న అంశాలపై దృష్టి సారించి మెరుగుపరుచుకుంటున్నామని వివరించాడు. భారత గడ్డపై వారికే ఆతిథ్యమివ్వడం తమ క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం అని జద్రాన్ అభివర్ణించాడు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే దానిపై దృష్టి పెడుతున్నానని, ఈ కొత్త బాధ్యతను ఆస్వాదిస్తున్నానని అన్నాడు.

## 309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్ కెప్టెన్ రూట్

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు.

ప్రజావీక్షణం దినపత్రిక

# తెలుగులోకి 'హనుమాన్ అంశ్'

రూ. 2 కోట్లతో తీసిన సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా కలెక్ట్ చేసిందంటే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. అది కూడా ఎలాంటి స్టార్ కాస్ట్, ప్రమోషన్లు, అంచనాలు లేకుండా సైలెంట్ బాలీవుడ్ లో రిలీజ్ అయిన ఓ చిన్న సినిమా గురించి ఇప్పుడు యావత్ దేశం మొత్తం మాట్లాడుకుంటుంది. అదే "హనుమాన్ అంశ్" చిత్రం.. ఈ సినిమాను ఇంతలా ఆదరించడానికి గల కారణం ఏంటి..? అని అనుకుంటున్నారా..? ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం ఆధారంగా ఈ సినిమా రూపొందింది. కేవలం ప్రేక్షకుల మౌత్ టాక్ తో పుంజుకుని ఇప్పుడు ఏకంగా రూ. 150 కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. అయితే ఇప్పుడు ఈ మూవీ తెలుగులోనూ రాబోతోంది. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హనుమాన్ అంశ్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు.త్రివిక్రమ్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18 న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయనుంది. నీమ్ కరోలి బాబా భక్తుల భావోద్వేగాలను, ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ ఆధ్యాత్మిక సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా ఎంతగానో ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. భక్తి రస చిత్రాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ముందుంటారు. ఆ కారణంతోనే ఈ సినిమాను తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఇక హనుమాన్ అంశ్ చిత్రానికి విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించారు. అలాగే ఈ చిత్రంలో శోభినావ్ సత్య, విహాన్ శెడ్గే ప్రధాన పాత్రల్లో నటించారు.




# స్పై డ్రామాతో సీక్రెట్ సోల్జర్..




నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'సీక్రెట్ సోల్జర్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘుబాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. 'చైనా పీస్'గా మొదలైన ప్రయాణం 'సీక్రెట్ సోల్జర్'గా ఎలా మారింది అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'చైనా పీస్' పేరుతోనే టీజర్ రిలీజ్ చేశాను. అలాగే రెండు పాటలు కూడా విడుదల చేశాను. అదే పేరుతో చాలా మార్కెటింగ్ చేశాం. మార్చిలో సినిమా రిలీజ్ చేద్దామని సెన్సార్‌కు పంపించాను. సెన్సార్ నుంచి అభ్యంతరాలు వచ్చాయి. రివ్యూ కమిటీలు, ఈబీసీ చైర్మన్, మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్.. ఇలా అన్ని స్థాయిలు దాటుకుని లిస్టు పంపించారు. అందులో మొదటి పాయింట్.. టైటిల్ 'చైనా పీస్' ఉండకూడదు. ఈ కథ ఆలోచన, ఉద్దేశంతో ఆలోచించుకుని 'సీక్రెట్ సోల్జర్' అయితే బాగుంటుందని ఆ టైటిల్ పెట్టాం. సెన్సార్‌లో దాదాపు 8 నెలలు ఈ సినిమా ఉన్నప్పటికీ, మేం ఏ ఆలోచనతో సినిమా తీశామో.. ఆ ఆలోచన విషయంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు. మా డైరెక్టర్ విశ్వనాథ్ గారు చాలా కష్టపడ్డారు. కంటెంట్ విషయంలో తగ్గించడానికి ఎక్కడా కూడా రాజీ పడలేదు. విజువల్స్ పరంగా చాలా చిన్న కట్స్ మాత్రమే వచ్చాయి. ఇది స్పై డ్రామా. ఇందులో స్పై యాక్షన్ కూడా చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఇండియా కి సంబధించిన ఓ కీలక ఇన్ఫర్మేషన్ లీక్ అయింది. ఆ సంఘటనకి నెల్లూరులో చాలా సాదాసీదాగా బతికే ఇద్దరు కుర్రాళ్లకి లింక్ ఏమిటి? ఆ సమస్యను పరిష్కరించగలిగారా లేదా? అనేది ఒక లైన్. ఫస్ట్ హాఫ్ లో ఫ్రెండ్‌షిప్ ఎమోషన్స్ చాలా బాగుంటాయి. మా ఇద్దరి క్యారెక్టర్స్ ఈ వరల్డ్‌లోకి ఎలా వచ్చాయి అనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. మంచి హ్యూమర్, ట్విస్టులు ఉంటాయి. ఫైనల్‌గా సినిమా ఒక మంచి ఫ్రెండ్‌షిప్ కథగా కూడా ఉంటుంది. స్నేహం, దేశభక్తి.. ఈ రెండు ఎమోషన్స్‌తో ఇప్పటివరకు చాలా తక్కువ సినిమాలు వచ్చాయి. ఇందులో అలాంటి ఒక కొత్త ఎమోషన్‌ను ఆడియన్స్ చూడబోతున్నారు. కచ్చితంగా ఈ సినిమాతో మమ్మల్ని గుర్తుపెట్టుకుంటారు అని చెప్పుకొచ్చారు.

# కొత్త సినీ యుగానికి శ్రీకారం శ్రీమద్భాగవతం

సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ భారతీయ సినిమా ప్రపంచంలో ఒక నూతన శకానికి శ్రీకారం చుడుతోంది. ఒకప్పుడు 'రామాయణ్', 'శ్రీ కృష్ణ' వంటి అజరామరమైన దృశ్య కావ్యాలతో కోట్లాది మంది భారతీయుల ఇళ్లల్లో, హృదయాల్లో భక్తిపరవశాన్ని నింపిన రామానంద్ సాగర్ కుటుంబం.. ఇప్పుడు అదే ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని వెండితెరపై అత్యంత వైభవంగా ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. భారతీయ పురాణ చరిత్రలోనే అత్యంత విస్తృతమైన కథా సముద్రం 'శ్రీమద్భాగవతం'. ఈ పవిత్ర గాథను కేవలం రెండు మూడేళ్ల వ్యవధిలో లేదా ఒకే సినిమాలో చూపించడం సాధ్యం కాదు. అందుకే దీనిని ఒక భారీ సినిమాటిక్ యూనివర్స్‌గా మలచి, మొత్తం ఏడు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ ఆధ్యాత్మిక మహాగాథలో తొలి అడుగుగా 'శ్రీమద్భాగవతం: పార్ట్ వన్ – విష్ణురథ' రూపుదిద్దుకుంటోంది. దివంగత రామానంద్ సాగర్ వారసత్వపు బాధ్యతలను ఆయన మనవళ్లు ఆకాశ్ సాగర్ చోప్రా, అమృత్ సాగర్ తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. '1971' చిత్రంతో జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని అందుకున్న అమృత్ సాగర్, అనుభవజ్ఞుడైన ఆకాశ్ సాగర్‌తో కలసి ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పాత తరం భావోద్వేగాలను, భక్తి శ్రద్ధలను కాపాడుతూనే.. నేటి తరం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఆధునిక సినిమాటిక్ శైలిలో ఈ కథను మలుస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ రామోజీ ఫిల్మ్ సిటీలో వైభవంగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ కోసం అత్యంత భారీ సెట్లు, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్‌ను సిద్ధం చేస్తున్నారు.

# నవ్వులు పూయిస్తున్న 'ఆదర్శ కుటుంబం' టీజర్

వెండితెరపై కుటుంబ కథా చిత్రాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన విక్టరీ వెంకటేష్ , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో తెరకెక్కిన మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. మొదటి నుంచి సినీ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తున్న ఈ చిత్రం నుంచి ఎట్టకేలకు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన టీజర్ అధికారికంగా విడుదలైంది. తొలుత ప్రకటించిన సమయానికి కాస్త ఆలస్యమైనప్పటికీ చిత్ర బృందం రీ–షెడ్యూల్ చేసిన సమయానికి టీజర్‌ను యూట్యూబ్ వేదికగా విడుదల చేసి అభిమానులకు పసందైన వినోదాన్ని పంచింది. తాజాగా విడుదలైన 'ఆదర్శ కుటుంబం' టీజర్ ఆద్యంతం ఆహ్లాదకరమైన వినోదం, ఆకట్టుకునే భావోద్వేగాలతో సాగింది. విక్టరీ వెంకటేష్ మార్క్ సహజ నటన, టైమింగ్‌తో పలికించిన సంభాషణలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు త్రివిక్రమ్ తనదైన శైలి చమత్కారమైన డైలాగ్స్, కుటుంబ బంధాల ప్రాధాన్యతను చాటే సన్నివేశాలతో మరోసారి మ్యాజిక్ చేశారు. వెంకీలోని ఫ్యామిలీ మ్యాన్ ఇమేజ్‌ను, త్రివిక్రమ్ రాతలోని పదునును సరిగ్గా మేళవించి ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మలిచినట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. డబ్బుకి సబ్బుకి ఓ పోలికుంది... మొదటిది చూస్తుండగానే కరిగిపోద్ది, రెండో ఆలోచించేలోపే అరిగిపోద్ది, అడుక్కునేవాళ్లకైనా ఆదివారం ఉంటుంది గానీ ఈ అప్పులోళ్లకి ఉండదు' అనే డైలాగ్స్ త్రివిక్రమ్ మార్క్‌ని చూపిస్తున్నాయి. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండటంతో మొదటి నుంచే ఈ జోడీపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి ఉంది. టీజర్‌లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వెంకటేష్‌తో ఆమె మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఫ్రెష్‌గా ఉండటంతో పాటు ఆమె పాత్రకు కూడా కథలో బలమైన ప్రాధాన్యత ఉన్నట్లు విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పటివరకు సినిమా నేపథ్యంపై పూర్తి గోప్యత పాటించిన చిత్ర బృందం.. ఈ టీజర్ ద్వారా కథా వాతావరణాన్ని, పాత్రల స్వభావాన్ని పరిచయం చేస్తూ అంచనాలను ఒక్కసారిగా రెట్టింపు చేసింది. ఫ్యామిలీ ఫన్, ఎమోషన్స్‌తో పాటు క్రైమ్ అంశాలు కూడా ఈ కథలో జోడించినట్లుగా టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. మరోవైపు ఈ మూవీ రిలీజ్ వాయిదా అంటూ జరుగుతోన్న ప్రచారానికి మేకర్స్ మరోసారి చెక్ పెట్టారు. 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 2నే థియేటర్లలోకి రానుందని టీజర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

# నా సినిమాలను నేను చూడలేను

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.






Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com